జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

రంగారెడ్డి | శనివారం 8 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పైలెట్ ప్రాజెక్టుగా అడవితల్లి బాట




- పల్లె పండగ 2.0పై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష
- గ్రామాల్లో నివశించే ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరుతో పాటు, గుంతలు లేని రహదారులు అందుబాటులో ఉంచాలనే లక్ష్యం
- పల్లె రోడ్ల సమాచారం అందరికీ తెలిసేలా జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్
- సాస్కీ నిధుల సాయంతో పల్లె పండగ 2.0ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలి
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామీణ రహదారులన్నింటినీ జియో రూరల్ రోడ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్



## వందేమాతరం మూలభావం అదే

- వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నాం
- 1937లో వందేమాతరం గేయంలో కొన్ని చరణాలను తొలగించారు
- ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుంది
- 'వందేమాతరం శబ్దం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది
- భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుంది.
- 'వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం.
- వందేమాతరం గీతం ఒక స్వప్నం, ఒక సంకల్పం..ఒక మంత్రం

## ఏపీలో రూ.లక్ష కోట్లకుపైగా పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం



- రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతాం
- మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తాం
- పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తాం
- రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు
- ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి ఉద్యోగాలు
- ఎన్‌పీఎస్‌పీఎల్ అడ్వాన్స్ మెటీరియల్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.2,081 కోట్లు - 600 మందికి ఉద్యోగాలు

**అమరావతి**


ఏపీలో రూ.1,01,899 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 85,870 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం 12వ ఎస్ఐపీబీ సమావేశమైంది. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో క్లస్టర్ వారీగా పారిశ్రామికాభివృద్ధి చేపడతామని తెలిపారు. మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపన చేస్తామన్నారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ - రూ.202 కోట్లు - 436 మందికి ఉద్యోగాలు ఎపిటోమ్ కాంపోనెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ - రూ.700 కోట్లు - 1,000 మందికి - మిగతా3లో



## పైలట్‌ను నిందించొద్దు

- విమాన ప్రమాదంపై తప్పుడు నివేదికలు ఇవ్వడంపై ఆందోళన
- ప్రాథమిక నివేదికలో పైలట్ వైపు నుండి ఎటువంటి తప్పు లేదు
- ఇటువంటి తప్పుడు నివేదికలు రూపొందించకూడదు
- సుప్రీంకోర్టు

## మహిళా క్రికెటర్ శ్రీచరణిరెడ్డికి రూ. 2.50 కోట్ల నజరానా



- గ్రూప్ 1 ఉద్యోగం, 1000 చ.గ. స్థలం ఇవ్వనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడి
- మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి
- పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్

**అమరావతి**

మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, - మిగతా3లో



## ఆ కమిటీలపై స్పెషల్ ఫోకస్

- తెలుగు తమ్ముళ్లకి మరో గుడ్ న్యూస్..
- టీడీపీ పార్లమెంటరీ నియోజకవర్గాల అధ్యక్షులను, కమిటీలను ప్రకటించే అవకాశాలు
- ఇప్పటికే ఈ కమిటీలపై కసరత్తు పూర్తి చేశామని చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే.
- తిరువూరు టీడీపీ నేతల పంచాయితీపై క్రమశిక్షణ కమిటీ నివేదికని కూడా సీఎం చంద్రబాబు పరిశీలించే అవకాశం



## ట్రంప్ భారత పర్యటనపై సమాచారం లేదు

- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్
- రహస్య, చట్టవిరుద్ధమైన అణు కార్యకలాపాలు పాకిస్తాన్ చరిత్రలోనే ఓ భాగం
- స్మగ్లింగ్, ఎగుమతి, ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు తెలిశాయి

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. బాబు సర్కార్ దిగిరావాల్సిందే

- వైఎస్ జగన్ అభిప్రాయంతో ప్రజలు ఏకీభవిస్తున్నారు
- పార్టీ అనుబంధ విభాగాలు కూడా ఇందులో తమ వంతుగా వివిధ వర్గాల ప్రజలను కలిసి ప్రజా స్పందనను సంతకాల రూపంలో విస్తృతంగా నమోదు చేస్తున్నారు
- వచ్చే వారంలో కోటి సంతకాల సేకరణపై రివ్యూ చేద్దాం
- ప్రభుత్వం దిగివచ్చే వరకూ మన పోరాటం ఆగదు
- మనతో కలిసివచ్చే పార్టీలను ఆహ్వానిద్దాం

**తాడేపల్లి**

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై పోరాటం చేయాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పార్టీ ముఖ్య నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ - మిగతా3లో





## షుగర్ ఉన్నోళ్లకు నో వీసా!

- ట్రంప్ సంచలన ప్రకటన
- షుగర్, ఒబెసిటీ ఉన్నవాళ్లకు యూఎస్ వీసా ఇవ్వరాదని స్పష్టం
- ఈ నిబంధనలు వెంటనే అమలు చేయాలని ఎంబసీలు, కాన్సులర్ కార్యాలయాలకు ట్రంప్ యంత్రాంగం ఆదేశాలు జారీ

# విద్య అందకదూరమవుతున్నగిరిజన బిడ్డలు.

సంవత్సర కాలం నుండి నలుగురు ఉపాధ్యాయులు విధులకుఎగనామం. మండల విద్యాశాఖ అధికారులకు ముడుపులు.

పాఠశాలల నిర్మాణ నిధులు దుర్వినియోగం.

జిల్లా విద్యార్థి సంఘం నాయకులు ఆరోపణ.






**అనంతగిరి మండలం.నవంబర్ 7.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఒక్క పిల్లవాడు విద్యకు దూరం కాకుండా విద్యకు దూరమైన పిల్లలను బడిలో చేర్పించి విలువైన విద్యను అందించాలనేఉద్దేశంతో స్వయాన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్టుదల కృషితో పనిచేస్తుంటే లక్షలాది రూపాయలు జీతాలు పుచ్చుకుంటున్న ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి విధులకు ఎగనామం పెడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు డివిజన్. అనంతగిరి మండలం కివర్ల పంచాయితీ బుడ్డి గరువు. పెదకోట పంచాయితీ చింతలపాలెం. మద్రే భూ. జీనబాడు పంచాయతీ దాయత్రి. గ్రామాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి విధులకు హాజరుకాకుండ వ్యక్తిగత వాలంటీర్లను నియమించుకొని ఎగనామంపెడుతున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు డివిజన్ విద్యార్థి సంఘం నాయకులు అరకు జోన్ నాయకుడు బట్నాయని చంటి. జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద మాధవరావు. జిల్లా నాయకుడుబణుగూరు బాబ్జి తదితరులుశుక్రవారం నాడుతదితరులు ఆయా గ్రామాల్లో పర్యటించగా ఉపాధ్యాయుల పనితీరును గ్రామస్తులు సత్యనారాయణ. స్వామి నాయుడు. గోపాలకృష్ణ. శ్రీను గ్రామ పెద్దలు విద్యార్థి సంఘం నాయకులనుకలిసి పరిస్థితి వివరించారని నాయకులు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కివర్ల పంచాయతీ బుడ్డి గరువు గ్రామంలోపూర్తిస్థాయి పాఠశాల భవన నిర్మాణం కొరకు గత ప్రభుత్వం నాడు నాడు నేడు పథకం కింద. నేడు పథకం కింద 9.లక్షల రూపాయలు మంజూరు చేసి ఉండగా నేటికీ భవన నిర్మాణం పూర్తి కాలేదని పునాదులు. పిల్లర్స్ నిర్మాణాలు జరిగి ఉన్నాయి తప్ప మిగతా కార్యక్రమాలు జరగలేదని ఫోటోలో కనిపిస్తున్న రెండు మూడు పెంకులతో నేసి ఉన్న పురిపాకే పాఠశాల భవనంగా చూపిస్తున్నారని నాయకులు తెలిపారు. వ్యక్తిగత వాలంటీర్లు నియమించుకొని నలుగురు ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతూ గిరిజన బాలల బాలలతో ఆట్లాడుకుంటున్నారని తీవ్రంగా ఆరోపించారు ఉపాధ్యాయుల పనితీరుపై గ్రామస్తులు నాయకులు ఫిర్యాదు చేసిన సంబంధిత విద్యాశాఖ అధికారులు నేటికీ స్పందించక పోవడం వలన ఉపాధ్యాయులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి మండల విద్యాశాఖ అధికారులకు నెలనెల ముడుపులు చెల్లిస్తున్నారని అందుకే చర్యలు లేవని బహిరంగ ఆరోపణలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకపోవడంతో గిరిజన బాలలు పాఠశాలలకు వెళ్లకుండా పశువులు కాపలాకు వెళ్ళిపోతున్నారని తల్లిదండ్రులు తెలిపినట్లు తెలిపారు. వాస్తవాలను తెలుసుకొనే భాగంలో పై గ్రామాలను పర్యటించి గ్రామస్తులు ద్వారా వాస్తవాలను తెలుసుకోవడం జరిగిందని నాయకుడు చంటి తెలిపారు ప్రస్తుతం గిరిజన విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారుల తీరుపై అదేవిధంగా ఉపాధ్యాయుల తీరుకు నిరసనగా మండల కేంద్రమైన అనంతగిరిలో సోమవారం నాడు విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ధర్నా కార్యక్రమం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు నాయకులు స్పష్టం చేశారు. బుడ్డి గరువు గ్రామ పాఠశాలభవనం యొక్కనిధులు ఏమైనట్లు.ఎందుకు భవన నిర్మాణం పూర్తి కాలేదు అనేదానిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను గ్రామ ప్రజలకు తెలియపరచాలని. సదరు ఉపాధ్యాయుడు నిధులను దుర్వినియోగం చేసి ఉన్నట్లయితే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్లో మాక్ డ్రిల్ నిర్వహణ




**గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** అత్యవసర పరిస్థితు లు మరియు ప్రమాదాలను నివ్వరించడానికి సంసిద్ధత మరియు సమన్వయాన్ని గణనీయంగా ప్రదర్శించడంలో గుంతకల్లు డివిజన్, దక్షిణ మధ్య రైల్వే వారు,బెంగళూరు లోని జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్ డి ఆర్ ఎఫ్) 10వ బెటాలియన్‌తో సమన్వయం గా తిమ్మనచెర్ల రైల్వే స్టేషన్లో పట్టాలు తప్పిన కోచ్ ను అనుసరిస్తూ మాక్ డ్రిల్ వ్యాయామం శుక్రవారం విజయవం తంగా నిర్వహిం చారు.ఈ వ్యాయామం ద్వారా రైల్వే ప్రమాద సమయంలో సిబ్బంది సిద్ధత,స్పందన,సమన్వయ సామర్థ్యాలను అంచనా వేయడమే లక్ష్యంగా ఒక అత్యవసర పరిస్థితిని ప్రతిరూపంగా సృష్టించారు. ఇందులో రైలు బోగీలలో ప్రయాణికులు ఇరుక్కు పోయినట్టుగా సన్నివేశం రూపొందించారు. సిమ్యులేషన్‌లో భాగంగా, 27 మంది ప్రయాణికులు బోగీలలో చిక్కుకుపోయారని భావించా రు.ఈ సమాచారం అందిన వెంటనే గుంతకల్లు నుండి మెడికల్ రిలీఫ్ టీమ్ మరియు యాక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్ (ఏఆర్ టి) బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి తరలించ బడ్డాయి. రైల్వే ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ తక్షణమే ఎన్ డి ఆర్ ఎఫ్ మరియు ఇతర రక్షణ అధికారులకు సమాచా రం ఇచ్చి,సంయుక్త చర్యలు ప్రారంభమయ్యాయి.రైల్వే మరియు ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ప్రత్యేక రక్షణ పరికరాలను ఉపయోగించి బోగీలలో చిక్కుకున్న ప్రయాణి కులను సురక్షితంగా బయటకు తీయడానికి సమన్వయంగా రక్షణ చర్యలు చేపట్టారు.ఈ డ్రిల్ సమర్థవంతమైన జట్టు పని మరియు సమయోచిత స్పందనను ప్రతిబింబించింది. ఇది కేవలం మాక్ డ్రిల్ మాత్రమే,నిజమైన ప్రమాదం కాదని గమనించాలి.ఈ వ్యాయామం సిబ్బందిలో అప్రమత్తత,సమర్థత మరియు సమన్వయాన్ని పెంచడమే లక్ష్యంగా నిర్వహించబడింది. బెంగళూరులోని రీజనల్ రెస్పాన్స్ సెంటర్ (ఆర్ ఆర్ సిహ) నుండి 30 మంది ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది ఉప కమాండెంట్ అభిషేక్ చౌబే ఆధ్వర్యంలో పాల్గొన్నారు. వీరితో పాటు రైల్వే బృందాలు కూడా ఏ ఆర్ టి (ఆక్సిడెంట్ రిలీఫ్ ట్రైన్) మరియు ఎస్ పి ఏ ఆర్ ఎం వి యూనిట్లతో కలిసి పనిచేశాయి.ఈ డ్రిల్ ఉదయం 09:00 గంటల నుండి 11:30 గంటల వరకు కొనసాగింది.ఈ వ్యాయామం సందర్భంగా కోల్డ్ కట్టింగ్ టూల్స్,సేబర్ సాస్,అబ్రాసివ్ కట్టర్స్ వంటి పరికరాలను ఉపయోగించి బోగీల గోడల ను,కిటికీలను కట్ చేసి గాయపడిన ప్రయాణికులను రక్షించే ప్రక్రియను ప్రదర్శించారు.ఇది విభిన్న విభాగాల మధ్య సమన్వయాన్ని,విపత్తు నిర్వహణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ కార్యక్రమాన్ని గుంతకల్లు డివిజన్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్త,అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ యు.సుధాకర్, సి ఈ ఎన్ హెచ్ ఎం/ఎస్ టి ఆర్. ఎం. శ్రీనివాస్, సి ఎస్ ఓ/ఎంఈహెచ్/హెచ్ క్యూ/ఎస్ సి ఆర్. ఎం. కిషోర్, ఎన్ డి ఆర్ ఎఫ్ ఉప కమాండెంట్ అభిషేక్ చౌబే, డి ఓ యం. ఎం. శ్రవణ్ కుమార్, డీసీఎం. ఎన్. మనోజ్, సి ఎం ఎస్ డాక్టర్ ఎన్. వేణుగోపాల రెడ్డి, డీఎస్ఓ.డి.సూర్యనారాయణ మరియు గుంతకల్లు డివిజన్ ఇతర అధికారులు వీక్షించారు. వీరంతా బృందాల సమన్వ యాన్ని మరియు నిబద్ధతను అభినందించారు.ఈ సంయుక్త మాక్ డ్రిల్ ద్వారా దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికుల భద్రతకు తన కట్టుబాటును మరియు జాతీయ విపత్తు సంస్థలతో కలిసి విపత్తు ప్రతిస్పందన సామర్థ్యాన్ని మరింత బలపరచాలనే కృషిని మరోసారి చాటి చెప్పిం దన్నారు.

# ముందస్తు పరీక్ష- కాన్సర్ నుండి రక్ష

– డాక్టర్ అరుణ




**గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా పట్టణలోని తిలక్ నగర్ లో ఏర్పాటు చేసి అవగాహన సదస్సు మరియు ర్యాలీ ద్వారా క్యాన్సర్ పై విజయం - స్క్రీనింగ్ తో సాధ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గంగాధర్, డాక్టర్ అరుణ మరియు కాన్సిలర్ రామాంజనేయులు, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డెమో సెక్షన్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అరుణ మాట్లాడుతూ ముఖ్యంగా సమాజంలో జీవన ప్రమాణా లు పెరగడం,జీవన శైలి లో మార్పులు రావడంతో ఎన్ సి డి ఎస్ 505 వ్యాధులు పెరుగు తున్నాయి. బి.పి, షుగర్ లతో పాటు ఈ రోజుల్లో క్యాన్సర్ కేసులు కూడా గణనీయం గా నమోదు అవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తం గా ప్రతి సంవత్సరం చాలా ఎక్కువ సంఖ్యలో కొత్త క్యాన్సర్ కేసులు గుర్తింప బడుతున్నాయి. వీటిలో చాలా కేసులు ఆలస్యం గా గుర్తించ బడటం తో రేడియో, కీమో చికిత్సలు తీసుకోవలసిన అవసరం రావడం, తిరిగి నయం చేయలేని స్థితి లో వుండటంతో అధిక మరణాలు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితులలో పేషెంట్ తో పాటు కుటుంబాలు అధిక ఆర్థిక భారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నార న్నారు. డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్యాన్సర్ నివారించేందుకు ఒకే ఒక పరిష్కారం "ఆరోగ్యకర మైన జీవనశైలిని అలవరచు కోవడం మరియు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం". బి.పి., షుగర్ పరీక్షలు ఎంత ముఖ్య మని భావిస్తున్నారో, అదే విధంగా క్యాన్సర్ పై అవగాహ న పెంచుకోవడం లో వుండాలి సూచించారు. క్యాన్సర్ అంటే భయపడాల్సిన పని లేదు, ముందుగానే గుర్తిస్తే పూర్తిగా నయం చేయగల వ్యాధి ఇది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రామాంజనేయులు, మున్సిప ల్ కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్స రాల పైబడిన ప్రతి పౌరునికి ఉచితంగా నోటి, రొమ్ము మరియు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తోంది.ఈ పరీక్షలు చేయించుకోవడానికి మీ ఇంటి వద్దకు వచ్చే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి సహకరించండి. అలాగే, మీ సమీపంలోని ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడ తాయి. ఇది కొందరికే వస్తుంది, నాకు రాదు అనే అపోహలు వదిలేయండి.ప్రజలందరూ ముందుకు వచ్చి ఈ పరీక్షలు చేయించుకోండి అని పిలుపు నిచ్చారు.డివై హెచ్ ఈ ఓ వేణుగోపాల్ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు మొహమాటం, బిడియంతో వెనుకంజ వేయకుండా ఆరోగ్య సిబ్బందికి సహకరిం చాలి.మీ వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి. ఏమైనా అనుమానాస్పద లక్షణాలు వుంటే వారిని వెంటనే మెడికల్ కాలేజి ఆసుపత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రివెంటి వ్ అంకాలజీ యూనిట్ కి రిఫర్ చేసి, వెంటనే ప్రత్యేక వైద్య సదుపాయం, ఉచితంగా అందించేలా ప్రభుత్వం చర్య లు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, ఆరోగ్య కార్య కర్త బాబావలి, ఎంఓ అసిస్టెంట్ రియాజ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగనవాడి కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుకు స్పందించిన విద్యుత్ అధికారులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం పుల్లాజీపేట గ్రామానికి వస్తున్న విద్యుత్ మెయిన్ లైన్ సంబంధించిన ఎల్ సి , ఎబి స్విచ్ ను ఏర్పాటు చేయాలని, ఈ సమస్య వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటం తో,సమస్య పరిష్కారం చేయాలని కలెక్టరేట్ లో స్పందన కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన రెడ్డి కృష్ణారావు (సోషల్ సర్వీస్ వర్కర్) అధికారాలు దృష్టికి తీసుకొని వెళ్ళారు. దీనికి వెంటెనే అధికారాలు స్పందించి సమస్యను పరిష్కారం చేశారు .దీంతో అధికారులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## మొంథా తుఫాన్ వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న చేనేత కార్మికులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం



**దుత్తలూరు నవంబర్ 7 (ప్రజా జ్యోతి ప్రతినిధి) డి. ప్రసాద్** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరియు దుత్తలూరు మండల కన్వీనర్ ఉండేలా గురవారెడ్డి ఆదేశాల మేరకు దుత్తలూరు మండలం భైరవరం గ్రామపంచాయతీ లోని జంగాలపల్లి గ్రామంలో మన కూటమి ప్రభుత్వం మొంథా తుఫాన్ వల్ల చేనేత కార్మికులు మగ్గం వేయడానికి వీలుకానందువలన వాళ్లు కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది దానికి కూటమి ప్రభుత్వం వారికి 50 కిలోలు రేషన్ బియ్యం, కందిపప్పు, నూనె,ఉల్లిపాయలు, బంగాళదుంప, చక్కెర ఇంటిలో నిత్యవసరాలు సరుకులను జంగాలపల్లి గ్రామంలోనీ 36 కుటుంబాలకి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల మాజీ సొసైటీ అధ్యక్షులు అన్నపురెడ్డి వెంగల్ రెడ్డి డీలర్ అన్నపురెడ్డి సుజాత మరియు దుత్తలూరు మండలం తహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది ఆర్ఐ వీఆర్వో లు పాల్గొనడం జరిగింది.

## కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి పై అసత్య ప్రచారం అవాస్తవం



**కర్నూలు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ )జిల్లా ప్రతినిధి** మద్దికెర కస్తూరి బా పాఠశాల ప్రిన్సిపాల్ గా జ్యోతి ని యథాతథంగా కానసాగించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరారు. మద్దికెర కస్తూరి బా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి పై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని అవి అవాస్తవమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. జ్యోతి ని ప్రిన్సిపాల్ గా కొనసాగించాలని వారు జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు కర్నూలు కు వచ్చారు. ప్రిన్సిపాల్ గా జ్యోతి టీచర్ వచ్చినప్పుటి నుంచి మంచి ఫలితాలు వస్తున్నాయని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని జ్యోతి టీచర్ ను కొనసాగించాలని వారు కలెక్టర్ కార్యాలయం ముందు మీడియా కు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు భరోసా

– మాజీ ఎంపీపీ కూన ప్రమీల




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ముఖ్యమంత్రి సహాయ నిధితో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి , మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలం ఇల్లయ్య గారి పేట గ్రామానికి చెందిన కొంచాడ వెంకట రమణ అనారోగ్యంతో బాధపడుతుండటం తో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ . 41000 చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, జిల్లా కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ అన్నెపు రాము ,పొందూరు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ, , మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస్ రావు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చాగలమర్రి నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏ పి యు ఎస్ ) చాగలమర్రి మండల శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీ వి. సుధాకర్ రావు , జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ శ్రీపతి, ఆళ్ళగడ్డ మండల కార్యదర్శి శ్రీ బుచ్చి బాబు , జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీ లక్ష్మిరెడ్డి గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా దాదాపు 50 మంది ఉపాధ్యాయులను కలవడం జరిగింది వారందరి డిమాండ్ లు ఏమనగా 1)ఉపాధ్యాయులకు గత మార్చి ,జూన్లో జరిగిన పదవ తరగతి పరీక్షల నిర్వహణలో పాల్గొన్న డిపార్ట్మెంట్ ఆఫీసర్, చీఫ్ సూపర్నెంట్లకు మరియు ఇన్విజిలేటర్లకు రావలసిన పారితోషికం ఇంతవరకు రాలేదు కాబట్టి వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు 2)పదవ తరగతి మూల్యాంకనం చేసినటువంటి ఉపాధ్యాయులకు రావలసిన టి ఏ మరియు డి ఏ ఇంతవరకు రాలేదు కాబట్టి వెంటనే మంజూరు చేయవలసిందిగా కోరడమైనది 3)కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడిచిపోయిన ఉపాధ్యాయులకు ,ఉద్యోగస్తులకు 4 డి .ఏ లురావలసి ఉండగా ఒక్క డి.ఏ ..మాత్రమే మంజూరు చేశారని మిగిలిన 3 డి ఏ లు కుడా వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 5)అదేవిధంగా పి.ఆర్సి .కి కొత్త చైర్మన్ ప్రకటించి మధ్యంతర భృతిని ప్రకటించవలసిందిగా డిమాండ్ చేశారు 6)బోధనేతర లను తొలగించి ఉపాధ్యాయుల పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు 7)2022 లో సరెండేర్ లీవ్ ల ఎంకాష్మెంట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు 8), బదిలీ కాబడి ప్రస్తుత పాఠశాలల్లోనే కొనసాగుతున్న హిందీ ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేసే కొత్త పాఠశాలలకు పంపించాలని డిమాండ్ చేశారు 9)కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఎం టి ఎస్ (మినిమం టైం స్కేల్ ) అమలు చేయాలి అని డిమాండ్ చేశారు 10) కొత్తగా నియమింప బడ్డ ఉపాధ్యాయులకు వచ్చే నెలకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# సీఎస్ఆర్ నిధులతో సర్వేపల్లికి కొత్త రూపు రూ.5 కోట్లతో ముత్తుకూరు, కృష్ణపట్నంలో మొదలైన తొలివిడత పనులు

**పొదలకూరు, వెంకటాచలంలోనూ పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు**

**అభివృద్ధికి సహకరిస్తున్న కంపెనీలకు ప్రత్యేక ధన్యవాదములు**

**అన్ని కంపెనీలు కూడా సీఎస్ఆర్ నిధుల్లో 70 శాతం ఈ ప్రాంతంలోనే ఖర్చుపెట్టాలి**

**అదానీ కృష్ణపట్నం పోర్టు సీఈఓ జగదీష్ పటేల్, సీఎస్ఆర్ హెడ్ రాజేష్ రంజన్, రామ్, వేణుగోపాల్ తదితరులతో కలిసి కృష్ణపట్నం తుఫాన్ షెల్టర్ లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, కుట్టుశిక్షణ, తాగునీటి పథకం, చెత్త తరలించే రిక్షాలను ప్రారంభించిన సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**నవంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీలను అదానీ ఫౌండేషన్ దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తుండటం ఎంతో సంతోషకర పరిణామం. మేజర్ పంచాయతీలైన రెండు గ్రామాల్లో సకల వసతులు కల్పించేందుకు అవకాశం ఏర్పడింది. మొదటి విడతలో ముత్తుకూరులో రూ.4 కోట్లు, కృష్ణపట్నంలో రూ.1 కోటి ఖర్చు చేస్తున్నారు. ముత్తుకూరు శ్మశానంలో వసతులు కల్పించడంతో పాటు గ్రామవీధుల్లో డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీరించనున్నారు. డంపింగ్ యార్డు, క్రికెట్ స్టేడియంతో పాటు సోలార్ లైట్లు కూడా అందుబాటులో రానున్నాయి. కృష్ణపట్నంలో స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్, ఇంటింటికీ తాగునీటి కుళాయి అందుబాటులోకి వస్తున్నాయి. తుఫాన్ షెల్టర్ ను 2019లో నేను మంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించాను. ఒక్క తుఫాన్ సమయాల్లో మాత్రమే ఈ షెల్టర్ ను ఉపయోగించుకోవడమే కాకుండా మిగిలిన రోజుల్లోనూ వినియోగించే పరిస్థితి తెచ్చాం. ఏడాదికి 600 మంది మహిళలకు ఇక్కడ కుట్టుశిక్షణ ఇవ్వబోతున్నారు. పోర్టులో అవసరమైన వస్త్రాలను ఈ మహిళలతో కుట్టిస్తారు..నేను కూడా ప్రభుత్వం తరపున యూనిఫాం ఆర్డర్లు వచ్చేలా ప్రయత్నం చేస్తా. యువతకు కంప్యూటర్ శిక్షణ ఇవ్వనుండటం సంతోషం. మరోవైపు కంపెనీ కూడా సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతోంది. ముత్తుకూరులో ఒక పెద్ద హాస్పిటల్ నిర్మించేందుకు కంపెనీ ముందుకొచ్చింది. పొదలకూరులోనూ బాలబాలికల హాస్టళ్లను రూ.5 కోట్లతో నిర్మించే ప్రతిపాదనలను కూడా వారిముందు పెట్టాం. నియోజకవర్గ వ్యాప్తంగా 1000 సోలార్ లైట్లు అందించబోతోంది. బాలికలకు 1800 సైకిళ్లు, వంద మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లు ఇవ్వబోతున్నారు. ముత్తుకూరులో బీపీసీఎల్ సంస్థ సహకారంతో రూ.7.50 కోట్లతో కేరళ మోడల్ లో హైస్కూలు నిర్మించబోతున్నాం. పామాయిల్



కంపెనీలు కూడా గిరిజన కాలనీలను దత్తత తీసుకున్నాయి. పరిశ్రమలు, ఫ్యాక్టరీల కోసం ఇళ్లు, భూములు, వ్యవసాయం, ఆక్వా సాగును ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారు. ఆయా సంస్థ కాలుష్యాన్ని కూడా వీళ్లే భరిస్తున్నారు. అన్ని కంపెనీలు తమ సీఎస్ఆర్ నిధుల్లో 70 శాతం ఈ ప్రాంత ప్రజల కోసం ఖర్చుపెట్టాలని విన్నవిస్తున్నాం. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులతోనూ సీఎస్ఆర్ నిధుల కోసం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ పాలనలో ఇలాంటి ప్రయత్నాలు జరగలేదు..కేవలం క్యాష్ అండ్ కలెక్షన్ మీదే ద?ష్టి పెట్టారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు రొటీన్ గా జరిగిపోతాయి.ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు ప్రత్యేక సంతోషం, సంతృప్తి ఉంటాయి.

## పారామెడికల్ సిబ్బంది సమస్యలు పరిష్కారం వెంటనే చేయాలి మా డిమాండ్



**కర్నూలు నవంబరు 07 (ప్రజా జ్యోతి న్యూస్ ) జిల్లా ప్రతినిధి** కర్నూలు డి ఎం హెచ్ ఓ కార్యాలయం -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ సార్ గారిని కలిసి పారామెడికల్ సిబ్బంది సమస్యలు -పరిష్కారం కొరకు వినతి పత్రం సమర్పించి,మా న్యాయమైన డిమాండ్లు తీర్చాలని చర్చించిన ప్రభుత్వ వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం ( టి ఎన్ టి యు సి ) రాష్ట్ర అధ్యక్షులు ఎం.నాగరాజు గారు,ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గౌరవ శ్రీ మాధవ రాజు గారు, నాగరాజు గారు మరియు మక్బుల్ గారు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది

## ఎన్ జి రంగా జయంతి వేడుకలు

**విగ్రహానికి నివాళి అర్పించిన - ఎంపీ, ఎమ్మెల్యే**



**బాపట్ల నవంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రైతు ఉద్యమ పితామహుడు ఆచార్య ఎన్ జి రంగా 125వ జయంతి సందర్భంగా బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శుక్రవారం అప్పికట్ల గ్రామంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,రంగా స్వాతంత్ర్య పోరాట యోధుడే కాకుండా, పార్లమెంట్‌లో గొప్ప నాయకుడిగా సేవలందించారని, రైతుల కోసం చేసిన పోరాటం దేశానికి ఆదర్శమని గుర్తుచేశారు.రంగాపై స్మారకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించిందని చెప్పారు.

## విద్య అందకదూరమవుతున్నగిరిజన బిడ్డలు. విద్య అందకదూరమవుతున్నగిరిజన బిడ్డలు.

**సంవత్సర కాలం నుండి నలుగురు ఉపాధ్యాయులు విధులకుఎగనామం. మండల విద్యాశాఖ అధికారులకు ముడుపులు.**

**పాఠశాలల నిర్మాణ నిధులు దుర్వినియోగం.**

**జిల్లా విద్యార్థి సంఘం నాయకులు ఆరోపణ.**

**అనంతగిరి మండలం.నవంబర్ 7.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి ప్రతి ఒక్క పిల్లవాడు విద్యకు దూరం కాకుండా విద్యకు దూరమైన పిల్లలను బడిలో చేర్పించి విలువైన విద్యను అందించాలనేఉద్దేశంతో స్వయాన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్టుదల కృషితో పనిచేస్తుంటే లక్షలాది రూపాయలు జీతాలు పుచ్చుకుంటున్న ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి విధులకు ఎగనామం పెడుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు డివిజన్. అనంతగిరి మండలం కివర్ల పంచాయితీ బుడ్డి గరువు. పెదకోట పంచాయితీ చింతలపాలెం. మద్రే భూ. జీనబాడు పంచాయతీ దాయత్రి. గ్రామాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి విధులకు హాజరుకాకుండ వ్యక్తిగత వాలంటీర్లను నియమించుకొని ఎగనామంపెడుతున్నారని అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు డివిజన్ విద్యార్థి సంఘం నాయకులు అరకు జోన్ నాయకుడు బట్నాయని చంటి. జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద మాధవరావు. జిల్లా నాయకుడుబణుగూరు బాబ్జి తదితరులుశుక్రవారం నాడుతదితరులు ఆయా గ్రామాల్లో పర్యటించగా ఉపాధ్యాయుల పనితీరును గ్రామస్తులు సత్యనారాయణ. స్వామి నాయుడు. గోపాలకృష్ణ. శ్రీను గ్రామ పెద్దలు విద్యార్థి సంఘం నాయకులనుకలిసి పరిస్థితి వివరించారని నాయకులు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కివర్ల పంచాయతీ బుడ్డి గరువు గ్రామంలోపూర్తిస్థాయి పాఠశాల భవన నిర్మాణం కొరకు గత ప్రభుత్వం నాడు నాడు నేడ

## మద్యం తాగి వాహనం నడిపిన ముగ్గురికి జైలు..



**ఆళ్లగడ్డ నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి, సెల్ ఫోన్ మాట్లాడుతూ, అతి వేగంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ ఎస్ఐ వర ప్రసాద్ తెలిపారు. ఇటీవల మద్యం తాగి వాహనం నడిపిన షేక్ మహమ్మద్ కైఫ్, షేక్ దస్తగిరి, ఎం.హుస్సేన్ బాషాకు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ 10 రోజుల జైలు శిక్ష విధించిందన్నారు.

## ప్రభుత్వం అనుమతి లేకుండా నిర్వహిస్తున్న అనూస్, కలర్స్ స్కిన్ కేర్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలలి



**కర్నూలు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ) జిల్లా ప్రతినిధి** ఏపి మహిళా సమాఖ్య జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా స్కిన్ పరీక్షల నిర్వహిస్తూ లేజర్ ట్రీట్మెంట్ లు చేస్తున్న అనూస్, కలర్స్, స్కిన్ కేర్ సెంటర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గిడ్డమ్మ, శ్రావణి, నగర కార్యదర్శి భారతి లు డిమాండ్ చేశారు శుక్రవారం నాడు స్థానిక సిఆర్ భవన్ లో జరిగిన ఏపీ మహిళా సమాఖ్య ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలైన అనూస్, కలర్స్, స్కిన్, హెయిర్ ప్లాంటేషన్ సెంటర్ల పేరుతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా సెంటర్స్ ఏర్పాటు చేసుకొని అర్హత లేనటువంటి స్కిన్ డాక్టర్లు చే వైద్య నిర్వహిస్తూ నిర్వహిస్తూ మహిళల నిర్వహిస్తూప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వారు మండిపడ్డారు సోషల్ మీడియాలో మహిళలతో అర్ధనగ్నంగా, అశ్లీలంగా ప్రకటనలు ఇస్తూ ఉన్నది లేనట్టుగా అసత్య ప్రకటనలతో మహిళలను మోసం చేస్తూ లక్షలకు లక్షల దండుకుంటున్నారని డబ్బులు కట్టలేనటువంటి వారికి వివిధ కౌన్సిలింగ్ ల రూపంలో ఈఎంఐ ( ఈఎంఐ )ద్వారా అప్పులు ఇప్పిస్తామని స్కిన్ అండ్ ఎయిర్ సమస్యలతో వచ్చేవారిని అప్పుల పాలు చేస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారని వారు మండిపడ్డారు వైద్యం కోసం వెళ్లినవారు వైద్యం వలన సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినప్పుడు మాకు వైద్యం వద్దంటూ విరమించుకున్నప్పటికీ ఈఎంఐ ( ఈఎంఐ )నెల నెల అమౌంటు అకౌంట్ లో కట్ చేస్తా ఉన్నారని ఇది దుర్మార్గమన్నారు కలర్స్ లాంటి సెంటర్లలో వైద్యం వికటించి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు గతంలో అనేకం జరిగాయని వారు మండిపడ్డారు, కావున అర్హత లేని వారిచే స్కిన్ అండ్ ఎయిర్ ప్లాంట్ చికిత్సలు చేస్తున్న కలర్స్ మరియు అనూస్, సెంటర్లపై చర్యలు తీసుకొని వాటిని రద్దు చేయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బాధిత మహిళలతో కలిసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా,అనూష్,కలర్స్ స్కిన్ కేర్ సెంటర్స్ మోసాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమైక్య నగర నాయకురాలు రేణుక, ప్రభావతి పావ ప్రభావతి, తదితరులు తదితరులు పాల్గొన్నారు

## గోదావరి లో వ్యక్తి గల్లంతు



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 7 :** అయ్యప్పమాల ధరించిన వ్యక్తి గోదావరి లో గల్లంతు అయిన విషయంలో కుక్కునూరు సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్సై రాజారెడ్డి గోదావరి లో ముమ్మర గాలింపు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై రాజారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం,మండలంలోని బెస్త గూడెం గ్రామానికి చెందిన కుమ్మరపల్లి నాగార్జున(25)అను వ్యక్తి సుమారు 20 రోజుల క్రితం అయ్యప్ప మాల దీక్ష వేయగా, ప్రతిరోజు గుండేటి వాగులో స్నానాలు చేసేవారని,గుండేటి వాగులో నీరు తగ్గిపోవడం వల్ల,శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో నాగార్జునతో పాటు సుమారు పదిమంది అయ్యప్ప దీక్ష మాల ధరించిన వారు స్నానాల కోసం దాచారం గోదారి రేవులోకి వెళ్లి స్నానాలు చేస్తుండగా, నాగార్జున ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినట్లు, నాగార్జున బావ అయిన కివ్వాక గ్రామానికి చెందిన నక్క పెదబాబు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి నాగార్జున బాడీ కోసం గాలింపు చర్యలు చేస్తున్నామని ఎస్సై రాజారెడ్డి తెలిపారు.

## ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వందేమాతరం గేయాలాపన




**కాకినాడ జిల్లా నవంబర్ 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో డిఎస్పి శ్రీహరి రాజు సూచనల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఆఫీసులో సిఐ బి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జాతీయ గేయం వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు సిబ్బందితో వేడుకలు నిర్వహించి వందేమాతర గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం,ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు,అన్నవరం ఎస్సై శ్రీహరి రాజు,రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ వార్డ్ సచివాలయం 'విజన్ యూనిట్' గా పేరు మార్పు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న మాజీ వాలంటరీ టి.ఎల్ రాజు




**గొల్లపూడి:(ప్రజా జ్యోతి న్యూస్):**సంతకాల పెడితే బోర్డు మీద పేరు మారుతుందేమో గ్రామ వార్డు సచివాలయం వ్యవస్థాపకులు పేరు మారదు వైఎస్ జగన్2019 అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున గ్రామ సచివాలయ వ్యవస్థ తెచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్. వైయస్ జగన్ పేరు చెబితే గుర్తుకొచ్చే పథకాలు,ఆరోగ్యశ్రీ , జలయజ్ఞం , 108 , 104 అంబులెన్స్ సర్వీసులు , ఫీజు రీయింబర్స్మెంట్ , వ్యవసాయానికి ఉచిత విద్యుత్ , గిరిజనులకు భూ పంపిణీ అనేసరికి.. వైయస్సార్ గుర్తుకు వస్తారు.అమ్మ ఒడి, రైతు భరోసా , కాపు నేస్తం , నేతన్న నేస్తం , చేయూత , ఆసరా , ఈ బీసీ నేస్తం , 31 లక్షల మందికి ఇల్లు , ఇళ్ల పట్టాలు , నాడు నేడు తో బడులు , ఆసుపత్రులు అభివృద్ధి , ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ , ఇంగ్లీష్ మీడియం,పోర్టులు , ఫిషింగ్ హార్బర్ లు , 17 మెడికల్ కాలేజీలు , ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ , రైతు భరోసా కేంద్రాలు , వాలంటీర్ , సచివాలయ వ్యవస్థ అనేసరిరు వైఎస్ జగన్ గుర్తుకు వస్తారు.చంద్రబాబు నాయుడు పేరు చెప్తే గుర్తుకొచ్చేది పేరు మార్చడం పథకాలు కాపీ కొట్టడం గుర్తు వస్తుంది.చంద్రబాబు నాయుడు కుటమి ప్రభుత్వం మార్చిన పేర్లు రైతు సేవ కేంద్రాలు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ నగరాలు, తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం, విద్యా మిత్ర, మనబడి మన భవిష్యత్తు, మత్స్యకారు సేవల్లో, ఆటో డ్రైవర్లు సేవల్లో, శక్తి యాప్, విజన్ యూనిట్, ఇది మీ చరిత్ర కాపీ కొట్టి పాస్ అవ్వడం.75 ఏళ్లు వచ్చాయి 40 సంవత్సరాలు సీనియర్ నాలుగు సార్లు ముఖ్యమంత్రి నీ పేరు చెబితే గుర్తుకు వచ్చే ఒక్క పథకాన్ని అయినా సొంతంగా ప్రారంభించి అమలు చెయ్యి చంద్రబాబు.మీరు పేరు మార్చిన ప్రతిసారి జగనన్న కీర్తి మరింత ఉన్నత శిఖరం కనబడుతుంది జగనన్న పేరు గ్రామ వార్డు సచివాలయం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రారంభించిన వ్యవస్థ గ్రామ వార్డు సచివాలయం పేరుని విజన్ యూనిట్ గా పేరు మార్చటాన్ని ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్న చేస్తున్నారు పత్రికా ప్రకటన ద్వారా పత్రిక ప్రకటన ద్వారా గా టి.ఎల్ రాజు వాలంటరీ విభాగ వింగ్ అధ్యక్షులు మైలవరం నియోజకవర్గం.

## ధర్మవరం గ్రామంలో మురళీరాజు పర్యటన




**కాకినాడ జిల్లా నవంబర్ 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన గళ్ళ పద్మరావు నూతన పాన్ కిరాణా షాపు ప్రారంఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,సిద్ద కాశీ ,సిద్ద శరణ్య గారు,కేసినేడ్డి సురేష్ ,తిమ్మాశెట్టి రాజా ,యాళ్ల ఏసు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగిచుటకు , ఇతర మరమత్తులు చేయుటకు లోలుగు సబ్ స్టేషన్ ,తాడివలస సబ్ స్టేషన్స్ పరిది లో నేడు శనివారం నాడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. లోలుగు ఇండస్ట్రియల్ ఫీడర్ గల లోలుగు , హెడ్క్వార్టర్స్ సంబంధించి ఇండస్ట్రియల్స్ కు , నందివాడ ఫీడర్ లో గల బురిడీ కంచరాం, నందివాడ, నరసాపురం అగ్రహారం, భగవాన్ దాస్ పేట, కేశవదాసు పురం ,గోరింట ఫీడర్ లో గల గోరింట, లైదాం, తుంగపేట, లొద్దలపేట, యాగాటిపేట, లుట్టపేట,తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపేవడం జరుగుతుందన్నారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాము 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని , ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను నిర్వీరం చేయడానికి కూటమి కుట్ర

**సమిష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం**
**కార్యకర్తల కు ఏ కష్టం వచ్చినా తోడుగా నిలుస్తా**
**రాయచోటి మున్సిపాలిటీ లోని29,30,31 వార్డుల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలు, నాయకులతో జరిగిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**రాయచోటి నవంబర్ 07 ప్రజా జ్యోతి** సమిష్టికృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందామని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి మున్సిపల్ పరిధిలోని 29,30,31 వార్డుల ప్రజలు, వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో రచ్చ బండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

**ప్రజల ఆరోగ్యంపై వ్యాపారం చేయొద్దు ప్రభుత్వ కళాశాలలు ప్రజల సొత్తు**

ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారంగా మార్చే ప్రయత్నం ఓ దుర్మార్గ విధానమన్నారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజన్‌లో భాగంగా స్థాపించబడిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, అనేక పేద కుటుంబాలకు ఆశగా మారాయన్నారు. అలాంటి సంస్థలను ప్రైవేటు వర్గాలకు అప్పగించాలన్న ప్రభుత్వం దురాలోచన చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వ తీరును ప్రశ్నించేందుకు, ప్రజల నిబద్ధతను నిరూపించేందుకు, కోటి మంది సంతకాల రూపంలో అభిప్రాయాన్ని గవర్నర్‌కు అందజేస్తా మన్నారు. ప్రజలే నిజమైన తీర్పరిగా నిలవాలన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమానికి కర్తవ్యంగా వ్యవహరిస్తోందని చెప్పారు. తన పదవీ కాలంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా తీసుకురాలేని చంద్రబాబు నాయుడు, ఇప్పుడు జగనన్న వేసిన బాటను అడ్డుకుంటున్నారన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో రెండు సంవత్సరాలు కోవిడ్ వైరస్‌తో పోరాడుతూ మిగిలిన మూడేళ్లలో 17 కళాశాలలు తెచ్చిన ఘనత జగన్‌కే చెందుతుందన్నారు. ఇది చరిత్రలో నిలిచిపోయే గొప్ప విజయం అని పేర్కొన్నారు.

**కార్యకర్తలు పార్టీ స్థంభాలు అన్యాయం జరిగితే సహించం**

పార్టీ కార్యకర్తల పట్ల ఎల్లవేళలా భరోసా ఇచ్చిన శ్రీకాంత్ రెడ్డి, కార్యకర్తల సమస్యల విషయంలో రాజీకి అవకాశమే లేదన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే, పార్టీ పూర్తిగా వారి వెనుక నిలుస్తుందని స్పష్టం చేశారు. పార్టీ కమిటీల బలోపేతానికి దిశానిర్దేశం చేస్తూ, అన్ని సామాజిక వర్గాల కమిటీలను బలోపేతం చేయాలని, త్వరలోనే వారికి గుర్తింపు కార్డులు అందిస్తామని చెప్పారు.

**18 నెలల పాలనలో ఒక కొత్త పెన్షన్ లేదు ఒక్క కొత్త ఇల్లు లేదు**

కూటమి ప్రభుత్వ పాలనలో స్పౌజ్ పెన్షన్లు మినహా ఒక్క కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. వికలాంగుల పెన్షన్లలో కూడా సదరం పేరుతో కోతలు వేస్తుండడం అన్యాయ మన్నారు. ఒక్క నూతన పక్కా గృహం కూడా మంజూరు కాలేదన్నారు. జగన్ హయాంలో నియోజక వర్గ వ్యాప్తంగా 20 వేల పక్కా గృహాలు మంజూరు చేయించి,95 జగనన్న కాలనీలును నిర్మింపచేసామని ఆయన గుర్తు చేశారు. పట్టణ పేదలకోసం నారాయణరెడ్డి పల్లె వద్ద 6వేల కు పైగా పక్కా గృహాలు మంజూరు చేసి, ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దామన్నారు.

**ఆరోగ్యశ్రీ నిర్వీర్యం కూటమి ప్రభుత్వం వైఫల్యం**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని బీమా కంపెనీలకు అప్పగిస్తుండడం వల్ల పేదలకు ప్రేమ, సేవాభావంతో కూడిన వైద్యం అందదన్నారు. బీమా కంపెనీలు వారి స్వలాభాల కోసం పాటుపడతారే తప్ప రోగుల గురించి పట్టించుకోక పోవచ్చునని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రూ.2700 కోట్ల బకాయిలు చెల్లించకపోవడంతో ఇటీవల నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలు నిలిపివేయడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులును ఎదుర్కొన్నారని ఆయన గుర్తు చేశారు.

**ఎన్నికల హామీలను మరచిన కూటమి ప్రభుత్వం**

ఎన్నికల ముందు మాయమాటలతో ప్రజలను కూటమిపార్టీలు మభ్యపెట్టారన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, వాగ్దానాలు విస్మరించార న్నారు. జగన్ హయాంలో ప్రజల జీవితాలను తాకిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు.

**పార్టీని కుటుంబంగా భావించి ముందుకు సాగుదాం శ్రీకాంత్ రెడ్డి పిలుపు**

కార్యకర్తలతో పేరుపేరునా మాట్లాడిన శ్రీకాంత్ రెడ్డి, వారిలో నిబద్ధత, విశ్వాసం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబం. కార్యకర్తలు, నాయకుల కష్ట నష్టాలలో తోడుగా వుంటానన్నారు. కలసికట్టుగా పార్టీని మరింత బలోపేతంచేసుకుందామన్నారు. పేదల కోసం, ప్రజల కోసం, న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, పట్టణ అధ్యక్షుడు నవాజ్, వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,జిన్నా షరీఫ్, మున్సిపల్ విభాగపు రాష్ట్ర కార్యదర్శి రియాజుర్ రెహమాన్, సీనియర్ నాయకులు అష్రఫ్ అలీ ఖాన్, జాకీర్, కౌన్సిలర్లు సాధక్ అలీ, కొలిమి ఛాన్ బాష,గౌస్ ఖాన్, ఆల్తాఫ్, అన్నా సలీం, సుగవాసి శ్యామ్,మేధావుల ఫోరమ్ నియోజక వర్గ అధ్యక్షుడు జానం రవీంద్ర యాదవ్, జిఎండి ఇర్షాద్, జిఎండి ఇమ్రాన్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి బేపారి అసద్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, జబీవుల్లా, జిలాన్ నాయకులు ఖలీల్, రైతుమిత్ర ఖాదర్ బాష, ఫైరోజ్, ఖలీల్, షా నవాజ్,రాజు, వెంకటాద్రి, సురేష్, ముఫాజ్, సరఫరాజ్,సమీర్,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్

**జి.కొండూరు:(అక్టోబర్ 07 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం లో శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గా గెలుపొంది 16 నెలలు పాలను చేస్తున్నారు. ఇప్పటికే నియోజవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారు. అనేక చోట్ల రహదారులను... వంతెన నిర్మాణాలను, రోడ్లను, డ్రైనేజీ కాలవలను మొదలగు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ఉన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో వర్షాధార పరిస్థితుల రీత్యా... మొంథా తుఫాన్ వలన నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. అలాగే గతంలో నియోజకవర్గంలో ప్రతి రైతుకు యూరియా ఎరువులు సమగ్రంగా అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి అమలు పరుస్తూ.... పాలన దక్షుడిగా ఎమ్మెల్యే వసంత పేరు గడించారు. ఇంకా నియోజకవర్గంలో రైతుల, కార్మికుల, శ్రామికుల, కష్టజీవుల, యువకుల, మహిళల, నిరుద్యోగ సమస్యలపై వారి సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం మైలవరంలో శాసనసభ్యుని కార్యాలయం వద్ద సుమారు నాలుగు గంటలపాటు ఎమ్మెల్యే వసంత ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా... ప్రజా సమస్యల అర్జీలను స్వీకరించే టందుకు ప్రభుత్వ ఉద్యోగులు.. విద్యుత్ శాఖ అధికారులు,వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు మరియు పలువురు శాఖ అధికారులు ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అనేకమంది వ్యక్తిగత సమస్యల గురించి, సమిష్టి ప్రయోజనాల సమస్యల గురించి అర్జీల రూపంలో శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ కు అందజేశారు. ప్రతి అర్జీని శాసనసభ్యులు వసంత పరిశీలన చేసి కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం చేసి, మరికొన్ని సమస్యలను తదితర అధికారులకు ఆ సమస్యల పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.... నియోజవర్గంలోని ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం ప్రజా దర్బార్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ ప్రజా దర్బార్ ప్రతి ప్రభుత్వ అధికారి తప్పనిసరిగా పాల్గొని ప్రజా సమస్యల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అనేకమంది పెట్టుబడిదారులు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఈ ముగ్గురు నాయకులు నిరంతరం కృషి చేస్తుండటం




అభినందనీయమన్నారు. ఈ సందర్భంగానే జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)మాట్లాడుతూ... ప్రజా దర్పర్ వేదిక ప్రజా సమస్యల పరిష్కారం కు దోహదపడుతుందన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన ప్రజా దర్బార్ కు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిద్దాం

**మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి**

**ప్రజా జ్యోతి తుగ్గలి** డాక్టర్ కావాలన్న పేదవాడి కలను సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు ,మాజీ జెడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పగిడిరాయి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ వ్యవస్థలకు అప్పగించకూడదు అంటూ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ జడ్పిటిసి జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్ర భుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్స హించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశా లలను ప్రైవేటు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గత ఎన్నికలకు ముందు ఎక్కడకు వెళ్లినా తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని, దేశంలోనే సీనియర్ నేతను.. సంపద సృష్టి ఎలా చేయాలో తెలిసని చంద్రబాబు ప్రచారం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. సమావేశంలో వైసిపి సీనియర్ నాయకులు బసిరెడ్డి, సర్పంచ్ సలహాదారుడు బోడిబండ హనుమంతు, సర్పంచ్ బోడి బండ



సౌజన్య, వైసిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ బావ సార క్షత్రియ కళ్యాణ మండపం.

**పామిడి నందు ఈన దినంఆదివారం**



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లిబెంగుళూరు శంకర కంటి ఆసుపత్రి. వారు ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రఘువీర్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు .బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు కంటి చూపు మందగించిన వారిని పరీక్షించి అవసరమైతే అన్ని రకాల లికంటి ఆపరేషన్లకు లిఉచితముగా ఆపరేషన్లు చేస్తారు .శంకర కంటి ఆసుపత్రి వారు ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి ఆపరేషన్లు అనంతరం తిరిగి గమ్యస్థానాలకు చేరుస్తారని లైన్స్ క్లబ్ సభ్యులు తెలియజేశారు కంటి వైద్య శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని రావాలని తెలియజేశారు .ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని పామిడి మండల ప్రజలు మరియు పామిడి చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపత నాయుడు మరియు రఘువీర్ కోరారు.

## మినర్వా ప్రాంగణంలో వందేమాతరం ఆలాపన...




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** వందేమాతరం రచించి 150 సంవత్సరాల కాలం పూర్తి అయిన శుభ సందర్భంగా.. ఈరోజు ప్రత్తిపాడు మినర్వా ప్రాంగణంలో వందేమాతరం గేయ ఉత్సవాలు నిర్వహిం చారు. ముందుగా గేయ రచయిత బంకించంద్ర చటర్జీ కి నివాళులు అర్పించిన అనంతరం, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వందేమాతరాన్ని ఆలపించారు. ముందుగా ప్రిన్సిపల్ మహేశ్వరి గారు మాట్లాడుతూ 1875 నవంబర్ 7 న బకించంద్ర చటర్జీ రచించారని, ఈ గేయం యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం జాతీయ జెండా పట్టుకుని స్కూల్ ఆవరణ ర్యాలీ నిర్వహించి భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ కుమార్, పిటి రవికుమార్, రాజీవ్ కుమార్, గఫూర్, త్రిమూర్తులు, షాలిని, విజయ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు



**కాకినాడ జిల్లా నవంబర్ 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇటీవల నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక, మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ముద్దా సత్య,దేవరపు సుదర్శన్ కార్తీక్ ముద్దా గోపాలకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు దాసం శేషారావు తెలియచేసారు. స్కూలు మరియు మండల స్థాయిలో సీనియర్ విభాగంలో మొదటి స్థానం సంపాదించి జిల్లా స్థాయికి ఎంపికైనందుకు శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జువ్వల స్వామి, నూకరాజు తదితరులు వారిని అభినందించారు.

## ప్రత్తిపాడు అఖిల్ స్కూల్లో వందేమాతరం 150 వ వార్షికోత్సవ వేడుకలు




**కాకినాడ జిల్లా నవంబర్ 07( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** మరో వెయ్యేళ్ళు గడిచినా భారతీయుల్లో వందేమాతరం గీతం స్ఫూర్తి అలాగే నిల్చి ఉంటుందని అఖిల్ విద్యాసంస్థల అధినేత ఇనకోటి గంగాధర్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి శుక్రవారానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం అఖిల్ స్కూల్లో జరిగిన వేడుకల్లో ఆయన విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు. అనంతరం ఇనకోటి మాట్లాడుతూ బ్రిటీష్ వాడి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం అని కొనియాడారు. 1875 నవంబర్ 7వ తేదీన ఈ గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గీతాన్ని జనగణమనతో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా గౌరవించిందని విద్యార్డులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఇనకోటి సునీత,స్కూల్ ఇంచార్జ్ నాగశ్రీ,కాలేజీ ప్రిన్సిపాల్ పిడుగు హరికృష్ణ,ఏవో కాశీనాథ్,అధ్యాపకులు మంగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో 3వ రోజు మొదలైన రిలే నిరాహార దీక్ష

**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మునిసిపల్ ఎగ్జిబిషన్ కు సంబంధించి తెలుగుదేశం పార్టీ కి చెందిన గుత్తేదారుడు సుమారు 1 కోటి రూపాయలు ఎగవేసిన నేపథ్యంలో, తిరిగి ఆ డబ్బును మునిసిపల్ ఖజానాకు చెల్లించేవరకు చేస్తున్న దీక్షల్లో భాగంగా ఇవాళ నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు మన్సూర్ ఇలాహి, మండల బీసీ ఉపాధ్యక్షులు జంగమయ్య యాదవ్ ల ఆధ్వర్యంలో 3వ రోజు రిలే నిరాహార దీక్షను ప్రారంభించడం జరిగింది. ఇంకా వీరితో పాటు ఈ దీక్షలో సోషల్ మీడియా ప్రొద్దుటూరు మండల అధ్యక్షులు మద్దు సురేష్ గారు జిల్లా మాజీ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు రసూల్, సుధాకర, జిల్లా ప్రచార విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయ్యవార్ రెడ్డి ఉన్నారు. ఈ దీక్షకు సంఘీభావంగా పాల్గొన్న వై.యస్. ఆర్.సి.పి ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి, అలాగే ఖాజా మోహిద్దిన్, పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశిధర్, గ్రీవెన్సెల్ నియోజవర్గ అధ్యక్షులు ఉప్పర మురళీధర్ , పూసల సంఘం మాజీ అధ్యక్షులు తుపాకుల




వెంకట రమణ , తోగట కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చౌడం రవి వైయస్సార్ టి యు సి అధ్యక్షులు ఖాజాపీర్, జిల్లా ప్రచార విభాగం ఉపాధ్యక్షులు గోటూరు వెంకటేష్, వై.యస్.ఆర్.సి.పి కి చెందిన పలువురు కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైదుకూరు మండలం ఉత్సలవరం గ్రామ సమీపంలో బెంగుళూరు విజయవాడ హైవే పై రైతుల నిరసన

**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రహదారి నిర్మిస్తున్న ఇరువైపులా రైతుల పొలాలు ఉన్నాయని వంతెన ఇరుకుగా నిర్మిస్తున్నారు దీనివల్ల ఇబ్బంది పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు. కాంట్రాక్టర్ పనులను అడ్డుకుంటే కేసులు పెడతామని బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు.బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు రైతులతో కలిసి వంతెన పరిశీలన. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచ్చలవరం గడ్డమారుపల్లి కోనాయపల్లి గ్రామాల ప్రజలకు రోడ్డుకు ఇరువైపులా పంట పొలాలు ఉన్నాయి. వంతెన నిర్మిస్తున్న ప్రదేశంలో 1984లో తవ్విన తెలుగుంగా కాలువ ఉండేది. ప్రస్తుతం కాంట్రాక్టర్ నిర్మిస్తున్న వంతెన కాలువ ప్రజల రాకపోకలకు సౌకర్యంగా నిర్మించడం లేదు. రోడ్డుకు ఇరువైపులా రైతులు బొప్పాయి అరటి వేరుశెనగ ఉల్లి తదితర పంటల పండిస్తారు కాబట్టి వాహనాలు వెళ్లేందుకు సౌకర్యంగా నిర్మించాలి అని డిమాండ్. ట్రాన్స్పోర్ట్ సౌకర్యం ఉంటేనే రైతు దగ్గర సరుకు తీసుకెళ్లేందుకు వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుపై వెళ్లి అవతలి వైపుకు దిగేందుకు మార్గం ఉండదు కాబట్టి కాంట్రాక్టర్ ఆలోచన చేయాలి. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకెళ్తామన్న రైతులు. ప్రస్తుతం రోడ్డు విస్తరణకు పొలాలు పోగొట్టుకున్న రైతుల వంతెన శాపంగా మార్చవద్దని



వినతి. వంతెన సౌకర్యంగా నిర్మించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామన్న బిజెపి కన్వీనర్ సుబ్బరాయుడు. అధికారులు సమస్యను పరిష్కరించు రైతులకు న్యాయం చేయాలని డిమాండ్.

# సామూహిక వందేమాతర గేయం ఆలాపన కార్యక్రమం

**ఆళ్లగడ్డ నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు 150 సంవత్సరాల వందేమాతరం గేయం వేడుకలను దేశవ్యాప్తంగా ఒకే నిర్ణీత సమయంలో ఉదయం 10 గంటలకు సామూహిక వందేమాతరం గేయం ఆలాపన కార్యక్రమ సందర్భాన్ని పురస్కరించుకొని అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని పాత బస్టాండ్ కూడలిలో ముఖ్య అతిథులుగా ఆళ్లగడ్డ మండలం డెవలప్మెంట్ ఆఫీసర్ నూర్జహాన్ మేడం , ఆళ్లగడ్డ మండలం మండల విద్యాధికారి గారు శ్రీమతి శోభా వివేకవతి, ఆళ్లగడ్డ టౌన్ ఎస్ఐ జయప్ప, ఆళ్లగడ్డ మున్సిపాలిటీ మేనేజర్ ఆనంద్, ఆళ్లగడ్డ మండలం ఎంఈఓ 2 గంగాధర్ , రిటైర్డ్ జిల్లా జడ్జి కాశిభట్ల శివప్రసాద్ , డాక్టర్ సి రామ్ గోపాల్ రెడ్డి అపుస్మ కోశాధికారి వై ఎన్ చంద్రశేఖర్, ఆఓపా సేవా సంస్థ కార్యదర్శి జీవి సుబ్బయ్య ఉపాధ్యాయులు ఐ.డి.ఎస్ హైస్కూల్ మరియు కెవి సుబ్బారెడ్డి హై స్కూల్ మరియు కే పి జి హై స్కూల్ మరియు శ్రీ అరుణోదయ యు పి స్కూల్ విద్యార్థులు తో కలిసి జాతీయ జెండాలతో పాత బస్టాండ్ కుడిలో 10 గంటలకు సామూహిక ఆలాపనగా వందేమాతరం గేయం ఆలపించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. భారత్ మాతాకీ జై వందేమాతరం జయహో భారత్ జయభారత్ అంటూ నినాదాలతో స్వాతంత్ర్య సమరయోధులకు ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు ముఖ్య అతిథులు సందేశాన్నిస్తూ భారత స్వతంత్ర సమర శంఖ నినాదం వందేమాతరం, బ్రిటిష్ వారి పాలిట సింహ స్వప్న నాదం వందేమాతరం, విప్లవ వీరుల అస్త్రం వందేమాతరం, దేశభక్తుల ప్రేరణ మంత్రం



వందేమాతరం 18 75లో బెంగాల్ కవి బంకిం చంద్ర చటర్జీ విరోచిత అమృత గేయం వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తి చేసుకున్న శుభవేళ సామూహిక గేయ ఆలాపన కార్యక్రమం చేయడం ఆళ్లగడ్డ దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచింది స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారి తూటాలకు లాటి దెబ్బలకు బెదరకుండా స్వాతంత్ర సమరయోధులు అందరూ వందేమాతరం నినాదం బ్రిటిష్ వారిలో వణుకు పుట్టించి బ్రిటిష్ వారి మెడలు వంచి 200 సంవత్సరాల బ్రిటిష్ వలస పాలన నుండి 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం సిద్ధించింది భావితరాలకు తరతరాలకు విద్యార్థులకు భారతీయులకు అందరికీ వందేమాతరం నినాదం ఉత్తేజ కరమైన నినాదం వందేమాతరం భారతమాత వైభవాన్ని భారతీయ సంస్కృతికి దేశభక్తికి స్ఫూర్తిదాయకం వందేమాతరం గేయాన్ని ఇచ్చిన కవి బంకిం చంద్ర చటర్జీ అమర్ రహే అంటూ విద్యార్థులు విద్యార్థులు అందరూ నినాదాలు చేశారు 1950 సంవత్సరం జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గేయాన్ని జనగణమన తో సమానంగా గౌరవిస్తూ జాతీయ గేయంగా అధికారికంగా స్వీకరించింది ప్రతి భారతీయుడికి ప్రేరణ చైతన్యం దేశభక్తికి స్ఫూర్తిదాయకం వందేమాతరం గేయం అని వెల్లడించారు.

# "ఇతాక ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా '150 సంవత్సరాల వందేమాతర గీతం సంబరాలు

– సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం.

**నవంబర్ 07 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నెల్లూరు క్షేత్ర కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం '150 సంవత్సరాల వందేమాతర గీతం' సంబరాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ?నెల్లూరులోని ఇతాక ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినులు, బోధన సిబ్బంది వందేమాతర గీతం ఆలాపనలో పాల్గొన్నారు. సదస్సులో నెల్లూరు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిధి పి.హరికృష్ణ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నెల్లూరు ఇతాక ఇంటర్నేషనల్ స్కూల్లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,



కులమత ప్రాంత భాషలకు అతీతంగా వందేమాతర ఉద్యమం కొనసాగిందని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ అల్లూరి సీతారామరాజు సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ ప్రతి ఒక్కరూ వందేమాతరాన్ని స్ఫూర్తిగా తీసుకొని నాటి స్వతంత్ర పోరాటాన్ని కొన సాగించారు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు చిన్నతనం నుంచి వందేమాతరం జనగణమన గీతాలు నేర్పించడంతోపాటు వాటి అర్థాన్ని తెలియజేయాలని అది జాతి సమైక్యతకు స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని తెలియజేస్తాయని అని ఆయన అన్నారు. 500 మంది విద్యార్థులు జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ వందేమాతర గీతాన్ని ముక్త కంఠంతో ఆలపించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకుడు జయప్రకాష్, ఇతాక ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ యమ్ సుబ్రహ్మణ్యం, జి యమ్ జీవన్ సంగం, ప్రిన్సిపాల్ శ్రీమతి శోభన లక్ష్మి నారాయణ,వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్ సరస్వతి, విద్యార్థులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నిరంతర స్ఫూర్తి మంత్రం.. 'వందేమాతరం'

**జిల్లా పోలీస్ కార్యాలయంలో 'వందేమాతరం' రచించి 150 వ వార్షికోత్సవం సందర్భంగా సామూహిక గేయాలాపన కార్యక్రమం**




**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం 'వందేమాతరం' సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మహాకవి బంకిమ్ చంద్ర చటర్జీ రచించి స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన 'వందేమాతరం' గేయానికి శుక్రవారంతో 150 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో దేశ భక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్, డి.పి.ఓ సిబ్బంది అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. సిబ్బందిలో జాతీయత భావాన్ని, ఐక్యతను మరింత పెంపొందేలా చేసింది. భారత్ మాతా కి జై ...అంటూ పోలీస్ అధికారులు, సిబ్బంది నినదించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, ఆర్.ఐ లు శివరాముడు, సోమశేఖర్ నాయక్, టైటస్, శ్రీశైల రెడ్డి, ఏ.ఓ వెంకటరమణ, ఆర్.ఎస్.ఐ లు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మైదుకూరు రాయల కూడలిలో జాతీయ గీతం ఆలాపన..

**వందేమాతరం గీతం రచించి నేటికి 150వసంతాలు పూర్తి**



**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు దేశ వ్యాప్తంగా ఉదయం 10:30 ని. కు జాతీయ గీత ఆలాపనలో ప్రతీ భారతీయుడు పాల్గొనాలని పిలుపు ఇవ్వడం జరిగింది. మైదుకూరు పట్టణంలో గౌరవ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సూచనల మేరకు నాలుగు రోడ్ల కూడలిలో విద్యార్థులు పౌరులు, పోలీసులు అధికారులు, కూటమి నాయకులు జాతీయ గీతం ఆలపించారు. 100అడుగుల భారీ జాతీయ పతాకం సగర్వంగా రెప రెప లాడుతుంటే విద్యార్థులు తిరంగా జెండాలు చేతబూని సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా రాయల కూడలిలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే శాసనసభ్యులు పట్టుదలగా 100అడుగుల ఎత్తున జాతీయ పతాకం ఏర్పాటు చేయడం, నేడు సంగర్వంగా పౌరులు ఇక్కడ ఈ కార్యక్రమం నిర్వహించుకోవడం సంతోషంగా వుందని పట్టణవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం టీడీపీ పట్టణ అధ్యక్షులు, కనీస వేతనాల కమిటీ రాష్ట్ర డైరెక్టర్ దాసరి బాబు నేతృత్వంలో ఇతర కూటమి నాయకుల సహకారంతో దిగ్విజయంగా జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిల ప్రియ



**రుద్రవరం నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండలం నరసాపురం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వంకు పాములేటి కుమార్తె నరసాపురం మెట్ట జి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే వివాహానికి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్



**దొర్నిపాడు నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలం డబ్ల్యూ .కొత్తపల్లె గ్రామానికి చెందిన తలారి సుబ్బమ్మ కుమారుడి వివాహానికి దొర్నిపాడు లోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# కలుగోట్ల గ్రామంలో- రైతుల అవగాహన,





క్షేత్ర సందర్శన-కెవికె శాస్త్రవేత్త రాఘవేంద్ర, చౌదరి

**ఏమ్మిగనూరు నవంబర్07 (ప్రజా జ్యోతి)** :మండల పరిధిలో కలుగోట్ల గ్రామంలో రైతుల అవగాహన మరియు క్షేత్ర సందర్శించిన కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కే రాఘవేంద్ర చౌదరి, సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి మండల వ్యవసాయ అధికారి శివశంకర్, గ్రీన్ డిజిటల్ ట్రస్ట్ రేఖ,కె.వికె శాస్త్రవేత్త రైతులకు సలహాలు సూచనలు చేస్తూ. మిరప పంటలో ప్రస్తుతం జెమిని వైరస్,తామర పురుగు,అంతరక్నోస్ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంది రసం పీల్చే పురుగులైన జిగురు పదార్థం విసర్జించటం వలన నల్ల మసి తెగులు వ్యాపించి కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కలు ఎదుగుదల లోపించి, పూత కాండం మీద ప్రభావం చూపుతుంది. పచ్చ దోమ వల్ల తల్లి పురుగులు ఆకు అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వలన ఆకులు పసుపు వర్ణముగా మారి దోనెలాగా ముడుచుకొని పోయి ఆకుల అంచులు ఎర్రబడటం జరుగుతుంది. పూత, కాయ మీద ప్రభావం చూపుతుంది, తామర పురుగు పిల్ల తల్లి పురుగులు ఆకుల అడుగు భాగంలో చేరి రసం పీల్చడం వలన ఆకులు దోనెలాగా కిందకు ముడుచుకుని పోయి ఆకులు అడుగు భాగంలో వెండి చార కనిపిస్తుంది. రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు మొగ్గలు రాలిపోవడం, కొత్త మొగ్గలు ఏర్పడకపోవడం వలన దిగుబడి తగ్గుతుంది. నివారణకు పసుపు రంగు జిగురు అట్టలు ఎకరాకు 10, నీలం రంగు చిగురు అట్టలు ఎకరాకు 10 పెట్టుకోవాలి. వేపనూనె 5 మిల్లీలీటర్లు/ లీటర్ నీటికి పిచికారి చేసుకోవాలి దీనివల్ల పురుగు గుడ్లను నివారిస్తుంది. 1) ఇమిడా క్లోప్రైడ్ ఏ0.5 /లీటీర్ నీటికి (లేదా)2) అసిటామిప్రిడ్ఏ0.5/లీటర్ నీటికి (లేదా) 3) పిప్రోనిల్ ఏ2 /లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. 4) 24.4% ం 12.1 ( అదామా వారి జమీర్) ఎకరానికి 400 పిచికారీ చేయాలని మరియు పురుగుమందులు మార్చి మార్చి పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండన్న మరియు గ్రామ రైతులు, ఏఈఓలు నరసింహ,రసూల్,వినోద్ విహెచ్ఎ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయులందరిలో స్వాతంత్ర్య స్పూర్తిని రగిలించిన గేయం వందేమాతరం

దేశ చరిత్రలో వందేమాతరానికి ప్రత్యేక స్థానం

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గీతాలాపన



**నవంబర్ 7 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి** )స్వాతంత్ర్య సంగ్రామంలో భారతీయులను ఏకతాటిపైకి తీసుకొచ్చి స్వాతంత్ర్య స్పూర్తిని రగిలించిన మహోన్నత దేశభక్తి గేయం వందేమాతరం అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వందేమాతరం గేయం ఔన్నత్యాన్ని కీర్తించారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం ఉదయం నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, అధికారులు, సిబ్బంది వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వందేమాతరం దేశభక్తి గేయాన్ని ఆలపించి ఆ గేయం గొప్పతనాన్ని, కీర్తిని మరొకసారి గుర్తుకు తెచ్చుకుంటున్నట్లు చెప్పారు. వందేమాతరం గేయం భారతదేశ చరిత్రలో ఒక ధృడమైన మైలురాయిగా కలెక్టర్ చెప్పారు. యావత్ భారతజాతిని సంఘటితం చేసి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించడంలో వందేమాతరం గీతం కీలక భూమిక పోషించిందన్నారు. సమాజంలో నేటికీ ఈ వందేమాతరం స్ఫూర్తి అవసరమన్న కలెక్టర్, మతాలు వేరైనా, భాషలు వేరైనా మొదట మనమంతా భారతీయులమనే విషయాన్ని గ్రహించి, అందరూ ఐకమత్యంగా దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వందేమాతరం గీతాలాపన అనంతరం జిల్లా కలెక్టర్ సిబ్బంది అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయకుమార్, కలెక్టరేట్ పరిపాలనాధికారి తుమ్మా విజయకుమార్, మత్స్యశాఖ జేడి శాంతి, ఐఅండ్‌పిఆర్ డిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఇ శివశంకర్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో భూ ప్రక్షాళన యజ్ఞం ప్రారంభం...14 వేల ఎకరాల ఆక్రమణలపై సర్వేకు శ్రీకారం

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నేతృత్వంలో రెవెన్యూ సిబ్బంది మీటింగ్..

ఒక్కో గ్రామానికి ఒక్కో టీమ్ ఏర్పాట్లు, పేదలకు న్యాయం లక్ష్యం.



**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలో భూములపై నెలకొన్న ఆక్రమణలను సరిచేసేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా రంగంలోకి దిగారు. మండలంలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలపై సమగ్ర సమీక్ష జరిపేందుకు ఈరోజు ఆయన ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్, స్పెషల్ ఆఫీసర్ శిరీష, తహసిల్దార్ కార్తీక్, అలాగే మండలంలోని రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో భూముల ఆక్రమణలు విస్తారంగా జరిగాయి. ఈ పరిస్థితికి తెరదించాల్సిన సమయం ఆసన్నమైందని. భూమిలేని పేదలకే ప్రభుత్వ భూములు ఇవ్వాలన్నది నా సంకల్పం. ఇందుకోసం ప్రక్షాళన కార్యక్రమం ప్రారంభించామని అన్నారు. ప్రభుత్వ భూముల పట్ల కొన్ని వర్గాలు దశాబ్దాల పాటు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పాటు అనధికార ఆక్రమణలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఇక భూములపై ఎవరి దందా నడవదు. లెక్క తేల్చి తీరుతానని ఎమ్మెల్యే గట్టి హెచ్చరిక జారీ చేశారు. మండలవ్యాప్తంగా సుమారు 14 వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణలో ఉన్నట్లు ప్రాథమిక లెక్కలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాల ఆధారంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ప్రత్యేక సర్వే బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి బృందంలో ఒక వీఆర్వో, ఒక సర్వేయర్, ఒక వీఆర్ఏ ఉండి, ఆక్రమిత భూముల సరిహద్దులు, రికార్డులు, లబ్ధిదారుల వివరాలను సమగ్రంగా పరిశీలిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, అసలైన భూమిలేని ప్రజలకు యజమాన్య హక్కులు కట్టబెట్టే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ బృందాలు ఫీల్డ్‌లోకి మొత్తం 20 రెవెన్యూ టీమ్‌లు ఏర్పాటు చేసి, ప్రతి టీమ్ ఒక్కో గ్రామంలో ఆక్రమణలను గుర్తించి లెక్క తేల్చే విధంగా ప్రణాళిక సిద్ధమైంది. ఈ బృందాలపై మండల తహసిల్దార్, ఆర్డీవో, స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో సర్వే జరుగుతుందని ఆక్రమణదారులు ఎవరైనా రాజకీయ ప్రభావం కలిగినవారైనా ఉపేక్ష ఉండదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల ప్రయోజనార్థం చేపట్టిన ఈ కార్యక్రమంపై కొందరు వర్గాలు చేస్తున్న దుష్ప్రచారంపై ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. ఇలా చేస్తే ఓట్లు తగ్గుతాయన్న భయంతో కూర్చోను. పేదల కోసం చేస్తే దుష్ప్రచారం చేసే వారు సిగ్గుపడాలి. చట్టపరంగా అవసరమైతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అయితే ప్రజల మద్దతు తనకు ఉంది, పేదల ఆశీర్వాదం తమకు అండగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల్లో ఆశలు, అధి పుట్టా సుధాకర్ యాదవ్ స్వయంగా సమీక్షలో పాల్గొనడంతో రెవెన్యూ సిబ్బందిలో చైతన్యం నెలకొంది. ఇప్పటికే పలు గ్రామాల్లో ఇప్పటికే సర్వే సన్నాహాలు ప్రారంభమయ్యాయి. మండల ప్రజలు ఈ కార్యక్రమాన్ని హర్షిస్తూ “దశాబ్దాలుగా భూమి దందాలు చూస్తున్నాం, ఇప్పుడు నిజంగా మార్పు వస్తుందని ఆశిస్తున్నాం” అంటూ చర్చలు మొదలుపెట్టారు. రాయలసీమ ప్రాంతంలో తరచుగా భూముల వివాదాలు, ఆక్రమణలు, దందాలు వార్తల్లోకి వస్తుంటాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మంగారిమఠం మండలంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించిన ఈ భూ ప్రక్షాళన కార్యక్రమం విస్తృత చర్చకు దారితీసింది. భూముల దందాలకు చెక్ పెట్టే ఈ ప్రయత్నం నిజంగా ప్రజల హక్కుల రక్షణలో మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. భూమిలేని పేదలకే ప్రభుత్వం ఇచ్చిన భూములు ఇవ్వడం న్యాయం. రాజకీయాలు కాదు ఇది పేదల జీవనాధార యజ్ఞం,” అని పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుకోవద్దు,

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలి

జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడిశెట్టి వీరబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్** రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రవేశపెట్టిన తర్వాత, ఆర్టీసీ బస్సుల్లో తీవ్ర రద్దీ నెలకొంది. ఈ రద్దీ కారణంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల్లో సీట్లు దొరకక, ఫుట్‌బోర్డులపై ప్రమాదకరంగా ప్రయాణం చేయడం విద్యార్థుల నిత్యకృత్యమైంది. రద్దీ కారణంగా చాలామంది విద్యార్థులు తరగతులకు హాజరు కాలేక, విద్యకు దూరమవుతున్నారు. పరీక్షల సమయంలో కూడా సమయానికి కళాశాలకు చేరుకోలేక, అనేకమంది విద్యార్థులు పరీక్షలకు దూరమవుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ లో గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థులు ఇప్పుడు బస్సుల్లో ప్రయాణం చేయడం కోసం నిజంగా ఒక యుద్ధం చేస్తున్నట్టుగా మారింది. ఈ పరిస్థితుల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి, శారీరక అలసటకు గురవుతున్నారు.చదువుల మీద దృష్టి కేంద్రీకరించాల్సిన విద్యార్థులు, ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణం చేస్తున్నారు.అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, రాబోయే పరీక్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని జై భీమ్ రావ్ భరత్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాండ్ చేశారు.ప్రభుత్వం ఈ సమస్యపై వెంటనే స్పందించకపోతే, విద్యార్థుల తరఫున ప్రతిపక్ష పార్టీలతో కలిసి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను. అదేవిధంగా, విద్యార్థుల ప్రాణాలు, భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వస్తే వెనుకాడమని స్పష్టం చేశారు

## కలెక్టరేట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం

వృద్ధులు, దివ్యాంగులుప్రజలకు మెరుగైన సౌకర్యాలు

కలెక్టరేట్‌లో లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నవంబర్ 7 : నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి** )కలెక్టరేట్‌కు నిత్యం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మించిన లిఫ్ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఛాంబర్ మొదటి అంతస్తులో ఉండడం వల్ల చాలామంది తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వారందరి కోసమే మంచి ఆలోచనతో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 60ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్య కారణాలతో మెట్లు ఎక్కలేక ఇబ్బందులుపడుతున్న ప్రజలు, ఉద్యోగులకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చి కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విజరుకుమార్, ఏవో తుమ్మా విజరుకుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాలలో ఇక నాణ్యమైన కరెంటు

రాష్ట్రంలోనే మొట్టమొదటిగా నెల్లూరు రూరల్ లో పూర్తిచేసుకున్నాం.

10వ తేదీ ఉదయం 10 గంటలకు కోదూరుపాడులో స్థానిక రైతులతో కలసి ప్రారంభిస్తా.

స్థానిక రైతులే ప్రారంభికులు.



**నవంబర్ 07 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి** )నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి వచ్చినతరువాత ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేందుకు 3-ఫేజ్ మరియు 24 గంటల కరెంటు కోసం 9,139 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రమంతటా కూడా కరెంటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా నెల్లూరు రూరల్ లో పనులు పూర్తిచేశాం. 10వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రజలకు అంకితం చేయబోతున్నాం. కోట్లాదిమంది ప్రజలకు కరెంటు కష్టాలు లేకుండా చేసేదానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో 18 గ్రామాలు, 3 డివిజన్లలో షుమారు 80వేల మంది ప్రజలకు కరెంటు కష్టాలు తీర్చే అభివృద్ధి పనులు పూర్తయ్యాయి. ఈ కార్యక్రమానికి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ‘చంద్రన్న విద్యుత్ వెలుగులు’ పేరుతో 10వ తేదీ ప్రజలకు అంకితం ఇవ్వబోతున్నాం. ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు నవంబర్ 07 (ప్రజాజ్యోతి** ):నియోజకవర్గానికి చెందిన 14 మంది బాధితులకు రూ. 8.94 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 146 మంది బాధితులు రూ.1.20 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, నందవరం మండల అధ్యక్షులు కాశీం వలి, మార్కెట్ డైరెక్టర్ దావీదు, రహిమాన్, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కడప అమీన్ పీర్ దర్గా ఉరుసు ఉత్సవాల్లో ప్రభుత్వ లాంఛనాలతో చాదర్ సమర్పణలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్

**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన అమీన్ పీర్ పెద్ద దర్గా ఉరుసు ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రభుత్వ లాంఛనాలతో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి , టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్, అలాగే తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తో కలిసి తలపై పూల చాదర్ పెట్టుకొని సాంప్రదాయ పద్ధతిలో దర్గాను సందర్శించి చాదర్ సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ అమిన్ పీర్ పెద్ద దర్గా నందు చాదర్ సమర్పించడం ఎంతో సంతోషంగా ఉందని హజరత్ గారు చూపిన సన్మార్గం మన అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఈ ఉరుసు సందర్భంగా పెద్ద దర్గా మరియు కడప నగరం మొత్తం ప్రభుత్వం ఆధ్వర్యంలో విద్యుత్ కాంతులతో అందంగా అలంకరించడం జరిగిందన్నారు. దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన ఈ అమీన్ పీర్ పెద్ద దర్గాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఎన్ ఎండి ఫిరోజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్



కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి హీదాయతుల్లా, దర్గా పీఠాధిపతులు, కడప టీడీపీ నాయకులు అమీర్ బాబు, జీలాని, మన్సూర్ అలీ ఖాన్, మిద్దె చిన్న హుస్సేన్, ఉప్పరి సురేష్, గోవిందా నాయుడు, ఖాదర్, రఫీ, నాగేశ్వర రావు, అర్షద్, ఫరూక్,అలీమ్, మాబాషా, ఖాజా, కడప నగర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నందవరం జడ్పీహెచ్ స్కూల్లో వందేమాతరం గీతాలాపన దేశాయ్ నెట్వర్క్ గురు రాజారావు

**నందవరం నవంబర్ 07(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో హెడ్ మాస్టర్ రామకృష్ణ అద్యక్షతన బిజెపి నాయకులు దేశాయ్ నెట్వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్ వందేమాతరం గీతం ఆలపించారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వారు మాట్లాడుతూ వందేమాతరం రచించిన బంకిం చంద్ర చటర్జీ 1882లో బెంగాలీలో ఆనంద మఠంలో నవల ద్వారా ఉద్భవించిన ఎన్నో ఉద్యమాల తర్వాత జాతీయ గీతంగా మారింది. అలాగే స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర గేయం ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దిందని పిల్లలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతు చిన్నప్పటి నుండే దేశభక్తి పట్ల అభిమానాన్ని పెంచుకోవాలని మీరంతా నేటిబాలురే రేపటిపౌరులుగా ఎదిగేవారని బుద్ధిగా చదువుకొని మన పాఠశాలకు మరియు మన గ్రామనికి మంచిపేరు




తీసుకొనిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయు లు, సిర్ పి. ఉరుకుందు, విద్యార్థులు, మాజీ సర్పంచ్ ఎల్ఎల్సీ కాల్వ చైర్మన్ రామన్న గౌడ్, కల్లెల్ శివ, డానియల్, మైనార్టీ నాయకులు అబ్దుల్, గని, మిన్నలా మరియు సోషల్ మీడియా కన్వీనర్ దండు వీరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు







భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్న కావలి యువత

ముఖ్య అతిధులుగా జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధుల,స్వచ్ఛంద సంస్థలు

**నవంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా కావలి మండలంలో శుక్రవారం నాడు మేర యువ భారత్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కావలి వరకు ఐక్యత పాదయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి,నెల్లూరు జిల్లా సెట్నెల్ సి.ఇ.ఓ ఏ నాగేశ్వరరావు, కావలి ఆర్ డి ఓ వంశీ కృష్ణ, ఎంపీడీవో సిహెచ్ శ్రీదేవి, కావలి మున్సిపల్ మేనేజర్ పవన్ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు కందుకూరి సత్యనారాయణ, సివి సత్యం పాల్గొన్నారు.అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్ బీ, రహీం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అబ్దుల్ హలీం, ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న, పరివర్తన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రెహమాన్, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, పాదయాత్రలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత దేశ పురోగతికి ప్రధాన శక్తి అని, సర్దార్ పటేల్ చూపించిన ఐక్యత విలువలను నేటి తరానికి చేరవేయడం అవసరమని పేర్కొన్నారు. సమాజ సేవలో యువత మరింత చురుకుగా పాల్గొని దేశ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. తదుపరి ఆర్ డి ఓ వంశీ కృష్ణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకీకరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత నిబద్ధత, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు. అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పాదయాత్ర ప్రజల్లో ఐక్యత, దేశభక్తి సందేశాన్ని వ్యాప్తి చేసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా అందరూ కలిసి వందేమాతరం పాటను పాడి దేశభక్తి స్ఫూర్తిని మరింతగా వ్యక్తపరిచారు.

# 150 వ, వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరిలి


**కర్నూలు ప్రతినిధి ( ప్రజా జ్యోతి న్యూస్ )నవంబర్ 07** వందేమాతరం150 ఏళ్ల సంస్మరణోత్సవంను పురస్కరించుకొని కర్నూలు లో కొండారెడ్డి బురుజు వద్ద వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమము నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత ఆత్మను ప్రతిబింబించిన నినాదం అని,అది ఒక జాతిని మేల్కొలిపిన శక్తి అని తెలిపారు. వందేమాతరం స్వాతంత్ర్య ఉద్యమకారులకు మనోబలాన్ని ఇచ్చి, సామాన్యులను సమరయోధులుగా మార్చిందని,ఈ పాట భారత మాత స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని, భారత ప్రజల ఐక్యతను, వైవిధ్యాన్ని జరుపుకుంటుందని తెలిపారు.భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణనిచ్చిన వందేమాతరం గేయం ఈ రోజు






150 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటోందని బంకించంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7న ఈ గేయాన్ని రచించారని తెలిపారు. ప్రతి ఒక్కరు జాతీయత భావాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ, ఆర్ ఐ ఓ లాలప్ప , మున్సిపల్ కమిషనర్ కార్యాలయ సిబ్బంది ఎన్ సి సి విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ప్రజలు పాల్గొనడం జరిగినది.

## ప్రతి పాఠశాలలో బాలల దినోత్సవం జరపాలి- రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ



**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈరోజు ఉదయం రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర కోశాధికారి భోగా గంగాధర్,సి.పి.యస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి శ్రీయపురెడ్డి జనార్ధన్ రెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు సమ్మేటివ్ అసెస్మెంట్ -1 నిర్వహించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అయితే ఆ షెడ్యూల్ ప్రకారం నవంబర్ నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవం రోజున కూడా ఉదయం, మధ్యాహ్నం విద్యార్థులకు పరిక్ష ఉంది. బాలల దినోత్సవం రోజున విద్యార్థులకు ఆట,పాటలు, నృత్యాల, దేశభక్తుల వేషధారణ పోటీలు,సభాకార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. దీని వల్ల విద్యార్థులకు బడి పట్ల ఆసక్తి పెరుగుతుంది. దేశభక్తుల త్యాగాలను తెలుసుకుంటారు. కాబట్టి నవంబర్ 14వ తేదీన ఉన్న పరిక్షలను వాయిదా వేసేలా డిఇఓ గారి ద్వారా ఉన్నతాధికారులను కోరామన్నారు.

## వందేమాతర గీతం 150 సం" పూర్తి :

బీజేపీ నాయకులు తోగాటి నరసింహులు




**ఏమ్మిగనూరు నవంబర్ 07(ప్రజా జ్యోతి ) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో బిజెపి నాయకులు అసెంబ్లీ కో కన్వీనర్ తొగట నరసింహులు ,పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జెట్టప్ప పాల్గొని వందేమాతరం గీత ను ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 150 సంవత్సరాలు పూర్తి అయినా వందేమాతరం గురించి పిల్లలకు రెండు లైన్లో క్లుప్తంగా చెప్పారు. అలాగే ఇంటింటా స్వదేశీ ప్రతి ఇంట్లో స్వదేశీ వస్తువులు వాడడం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బాలప్ప ,తిరుమల , మాతాజీ లు పట్టణ ప్రధాన కార్యదర్శి శివ, బండ రవి, గణప వీరేష్,ఈరన్న గౌడ్,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డిని మర్యాదపూర్వం కలిసిన కేఆర్ మురహర్ రెడ్డి



**ఏమ్మిగనూరు నవంబర్ 07 (ప్రజా జ్యోతి):**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.వి.మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా నియమితులైన జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి శాలువా,పూలమాలతో సత్కరించారు. పార్టీ మార్గదర్శకాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. జిల్లా అధ్యక్షులు యస్.వి. మోహన్ రెడ్డి, పార్టీ పటిష్టతకు కొత్త ఉత్సాహం తీసుకువచ్చే విధంగా సమిష్టిగా పని చేయాలని, ప్రజలతో కలసి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలపరచాలని సూచించారు..

## అక్రమంగా సస్పెండ్ చేసిన డ్రైవర్ సుబ్బిరెడ్డిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి




**బద్వేల్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ సుబ్బిరెడ్డి పై అక్రమంగా సస్పెన్షన్ వేశారని తనను మళ్లీ విధులకు తీసుకోవాలంటూ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగ సంఘాల ఐక్యవేదిక డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ సుర జనార్దన్ రావు ఆధ్వర్యంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ తో కలిసి ఆర్టీసీ డిపో గేటు వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.. ఈ సందర్భంగా ఆర్టీసీ ఎంప్లాయిస్ అంత ఎర్ర బ్యాడ్జీలు ధరించి డ్రైవర్ సుబ్బిరెడ్డి పై పెట్టిన అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ నినాదాలు చేశారు.. తన విధి నిర్వహణలో ఎంతో నిజాయితీగా పని చేస్తూ అందరి అధికారుల మన్ననలు పొందిన డ్రైవర్ సుబ్బిరెడ్డి తన పదేళ్ల విధి నిర్వహణలో ఎలాంటి రీమార్క్ లేకుండా పనిచేశారని, ఆటో డ్రైవర్ మద్యం సేవించి చేసిన ప్రమాదానికి బస్సు డ్రైవర్ను సస్పెండ్ చేయడం ఏమిటని, వారు ప్రశ్నించారు.. ఇప్పటికైనా ఆర్టీసీ డ్రైవర్ సుబ్బిరెడ్డిని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని అలాగే స్త్రీ శక్తి పథకం కారణంగా ఇబ్బందులు పడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో సెక్రటరీ చంద్రయ్య ఆర్టీసీ ఎంప్లాయిస్ శ్రీధర్ మల్లికార్జున కేవస్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం



జనసేన తరుపున బలిరెడ్డి గణేష్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం

ముఖ్యఅతిథిలుగా హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ,జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** స్థానిక గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు,24 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జనసేన తరుపున బలిరెడ్డి గణేష్ ఆత్మ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. అనంతరం నూతన చైర్మన్ పైడిపాల సూరిబాబును, 24 మంది కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ, నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరో విశిష్ట అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఆత్మ చైర్మన్ గా ఎన్నికయినా పైడిపల సూరిబాబు ను, జనసేన పార్టీ తరుపున బలిరెడ్డి గణేష్ ని శాలువాతో సత్కరించి, జనసేన తరుపున ఆత్మ డైరెక్టర్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు జనసేన నాయకులు కత్తిపూడి బాబీ,జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు,రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, కురుమల్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, మాదారపు వీరబాబు, గండికోట శ్రీను, మురారి సుబ్బు,అడపా భరత్,ఎస్వీఎస్ అప్పలరాజు, జగ్గంపేట నియోజకవర్గం, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో "వందేమాతరం" 150వ వార్షికోత్సవం మరియు సాయి కాలేజీ 25వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

**రాయచోటి నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** భారత జాతీయ గీతం "వందేమాతరం" కు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, శుక్రవారం నాడు శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, రాయచోటిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ మరియు కరెస్పాండెంట్ శ్రీ కె. పి. వి. సుబ్బయ్య గారు మాట్లాడుతూ, పేద మరియు మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించాలనే లక్ష్యంతో 2001 సంవత్సరంలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు ఉద్యోగ అవకాశాలను పొందేలా కళాశాల నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. అలాగే, 2024 సంవత్సరంలో కళాశాల నాక్ గుర్తింపు మరియు ఆటోనమస్ హోదా పొందడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో యూనివర్సిటీ హోదా సాధించడానికి కళాశాల సమష్టిగా కృషి చేస్తోందని సుబ్బయ్య గారు తెలిపారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వందేమాతరం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణనిచ్చిన జాతీయ గీతమని, దేశభక్తి భావనను మేల్కొలిపే శక్తివంతమైన నినాదమని పేర్కొన్నారు. 1875లో బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన ఈ గీతం భారత చరిత్రలో అపూర్వ స్థానం సంపాదించిందని ఆయన అన్నారు.కార్యక్రమంలో విద్యార్థులు సమూహంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి, దేశభక్తి గీతాలు మరియు నినాదాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. అధ్యాపకులు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేలా ప్రేరేపించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్



డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళా క్రికెటర్ శ్రీ చరణి (కడప బిడ్డ) కి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం

రూ.2.5 కోట్ల నగదు నజరానా

ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం

గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం


మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి

మహిళా క్రికెటర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్

**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ. 2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం లో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు.



భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్



కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.

## ఐఐటీ వారణాశి నుండి పీహెచ్.డి డిగ్రీ సాధించిన యువ శాస్త్రవేత్త

- చరిత్ర సృష్టించిన ధర్మపురం గ్రామవాసి మొదలవలస ఉదయ భాస్కర రావు
- యువకుడి విజయాన్ని గ్రామ విజయంగా భావిస్తున్న గ్రామస్తులు
- హర్షం వ్యక్తం చేస్తూ ,శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం ధర్మపురం గ్రామానికి చెందిన మొదలవలస ఉదయ భాస్కర రావు సిక్కోలు జిల్లాకే గర్వకారణం అయ్యాడు. ప్రఖ్యాత ఐఐటీ ( భారతీయ విశ్వ విద్యాలయం ) , వారణాసి లో పీ.హెచ్.డి డిగ్రీ పొంది చరిత్ర సృష్టించాడు. అక్టోబర్ 16 వ తేదీన జరిగిన 14 వ కాన్వోకేషన్ లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్.డి. డిగ్రీని శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం ధర్మపురం గ్రామము కు చెందిన స్వర్గీయ మొదలవలస స్వామి బాబు మాస్టర్ కుమారుడు మొదలవలస ఉదయ భాస్కర రావు పొందారు. "భవిష్యత్తు హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ కోసం ఎలక్ట్రో-కాటలిసిస్ మెటీరియల్స్ అభివృద్ధి మరియు సిస్టమ్ లెవెల్ ఇంటిగ్రేషన్ అనేది ఆయన చేసిన పరిశోధన శీర్షిక. ఈ పరిశోధనలో సౌర శక్తి ఆధారిత హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ సాంకేతికతల సిస్టమ్ లెవెల్ ఇంటిగ్రేషన్ హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్ పై దృష్టి పెట్టారు.దీంతో ధర్మపురం గ్రామస్థులు ఈ విజయాన్ని గర్వంగా, హర్షంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు తండ్రి ఎం. స్వామీ బాబు, ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎల్లప్పుడూ ప్రేరణగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఉదయ భాస్కర రావు సి.ఎస్. ఐ.ఆర్ ( నేషనల్ మెటలర్జికల్ లేబరేటరీ ( ఎన్.ఎం.ఎల్ ) జంషెడ్ పూర్ లో ప్రిన్సిపాల్ సైంటిస్ట్ గా , ఇంజనీరింగ్ విభాగానికి హెచ్. ఓ.డి గా వ్యవహరిస్తున్నారు. .వారి విజయానికి సూపర్‌వైజర్లు, సహచరులు, కుటుంబ సభ్యుల మద్దతు కీలకంగా నిలిచిందని ఉదయ్ భాస్కర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు . భవిష్యత్తులో ఎనర్జీ స్టోరేజ్ ,రెన్యువబుల్ ఎనర్జీ సిస్టమ్స్ పై మరింత పరిశోధనలు చేయాలన్నదే తన లక్ష్యమని తెలిపారు. విజయవంతమైన తన పరిశోధనలో హైడ్రోజన్ ఉత్పత్తి , మిథనాల్ ఫ్యూయల్ సెల్స్లో విస్తృతంగా పని చేసిన ఉదయ భాస్కర రావు, భవిష్యత్తులో



ఈ సాంకేతికతలు విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా తగ్గించగలవని, పునరుత్పత్తి శక్తి వనరుల ఉపయోగంతో కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గించి, పర్యావరణాన్ని రక్షించగలవని తెలిపారు. ఇవి సౌర శక్తి, హైబ్రిడ్ ఎనర్జీ సిస్టమ్స్ తో కలిపి, ఎక్కడైనా సరళమైన, తక్షణ విద్యుత్ అందుబాటును అందిస్తాయన్నారు. ఇలా అవినీతిరహిత, శక్తి సురక్షిత పరిష్కారాలు భవిష్యత్తులో విద్యుత్ బిల్లులను తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించడంలో కీలకంగా ఉంటాయని చెప్పారు. ఉదయ భాస్కర్ ఘన విజయం పట్ల మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ,వైసిపి రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) , యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు,పొందూరు మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్, ఇరు పార్టీ నేతలు , గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి




**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ప్రొద్దుటూరు మండలం దొరసాని పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని తిమ్మయ్య కాలనీ నందు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 25 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ చేసిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ కార్యక్రమంలో దొరసానిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, పంచాయతీ రాజ్ డి.ఇ లక్ష్మినారాయణ రెడ్డి, పంచాయతీ రాజ్ ఎ. ఇ గణేష్, పంచాయతీ సెక్రటరీ సాంబశివారెడ్డి,నాయకులు భాస్కర్ రెడ్డి,అరవ రాజా,చెంద్రాయుడు,వరద శివ,సింగరయ్య,బోనం గురివిరెడ్డి,తలారి పుల్లయ్య,తలారి రమేష్,వద్ది ఓబులేసు,మైకేల్,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పదవ వార్డులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి సిపిఐ



**రాయచోటి నవంబర్ 07 ప్రజా జ్యోతి** రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, మున్సిపల్ కమిషనర్ జి రవి, గారికి స్థానిక సమస్యలను సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, చరవాణి ద్వారా తెలియజేయగా వెంటనే స్పందించి అక్కడికి వచ్చిన కమిషనర్ పదో వార్డులోని వీధులను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం, ఇళ్ల మధ్యన ఉన్న చెత్త కుప్పలను తొలగించి అధికారులను ఆదేశించారు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## వెటర్నరీ కళాశాలలో ఘనంగా జరిగిన వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం







**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజాజ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన వెటర్నరీ కళాశాల, ప్రొద్దుటూరు లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "వందే మాతరం" గీతం 150వ వార్షికోత్సవాన్ని దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెటర్నరీ కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. హెచ్. శ్రీనివాస ప్రసాద్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. డి.ఇందిర, ఫ్యాకల్టీ సభ్యురాలు డా. గాయత్రీ, ఇతర బోధకులు, సిబ్బంది అలాగే ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు వందే మాతరం గీతాన్ని సమూహంగా ఆలపించి, ఆ గీతం యొక్క ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. వారు మాట్లాడుతూ "వందే మాతరం మన స్వాతంత్ర్య సమరానికి ప్రేరణ ఇచ్చిన గీతంబీ దేశప్రేమకు ప్రతీక" అని పేర్కొన్నారు. డా. సి. హెచ్. శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ, "వందే మాతరం మన దేశ ఆత్మను ప్రతిబింబించే గీతం. యువతలో దేశభక్తిని పెంపొందించడంలో దీని పాత్ర అపారము" అన్నారు. డా. డి. ఇందిర, డా. గాయత్రీ దేశభక్తి విలువలను ఆచరణలో చూపాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో అందరూ "వందే మాతరం జై హింద్" నినాదాలు చేస్తూ దేశ సేవకు అంకితభావంతో ఉండాలని ప్రతిజ్ఞ చేసారు

## తాటిగుంట్లపల్లె లో ఉలవలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి




**వీరబల్లి నవంబర్ 07 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం తాటిగుంటపల్లి గ్రామ రైతు భరోసాల దగ్గర ఈరోజు ఉలవల పంపిణీ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి రాయచోటి ఏరియా అధ్యక్షుడు హరినాథ్ నాయుడు తాటిగుంటపల్లి సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి పరిశీలన కార్యక్రమం చేశారు అక్కడ చేస్తున్నటువంటి సమస్యలయ సిబ్బంది విషయం అడిగి తెలుసుకున్నారు 10 కేజీలు ఉలవలు బ్యాగు 112 రూపాయలు క్యాష్ తీసుకుంటున్నారు రైతుకు కావలసిన ప్రూఫ్స్ పట్టాదారు పాస్బుక్ జిరాక్స్ ఆధార్ జిరాక్స్ సెల్ నెంబర్ కుంటున్నాము అదేవిధంగా అక్కడ ఫోటో కూడా తీసుకుంటున్నాము అని సిబ్బంది చెప్పడం జరిగింది ఈ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని మండలాలలో కూడా ఇదే విధంగా సక్రమంగా రైతులకు అందరికీ న్యాయం జరిగే విధంగా పంపిణీ చేయాలని ఆయన అన్నారు రైతులు ఉలవలు తీసుకుపోయిన ప్రతి ఒక్క రైతు ఈకేవైసి చేసుకోవాలని అన్నారు

# అంగన్‌వాడీల్లోని చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

**ప్రతి బిడ్డ సంరక్షణను ఒక బాధ్యతగా భావించండి ఐసిడిఎస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నవంబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఐసిడిఎస్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో చేపడుతున్న పలు కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మంచి పోషణ అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సిడిపివోలు, సూపర్‌వైజర్లు ఒక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి చిన్నారిపై వ్యక్తిగతంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతినెలా క్రమం తప్పకుండా బరువు, ఎత్తు నమోదు చేయాలన్నారు. చిన్నారుల వయస్సు తగ్గ ఎత్తు, బరువు ఉండేలా చూడాలన్నారు. బలహీనంగా ఉన్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారి తల్లిదండ్రులను కలిసి మాట్లాడాలని, వైద్యులను తీసుకెళ్లి చూపించాలన్నారు. మనం చేసే పని పట్ల నిబద్ధత ఉండాలన్నారు. అంకిత భావంతో విధులు నిర్వహిస్తేనే మెరుగైన ఫలితాలు వస్తాయన్నారు.

**ఏ ఒక్క మహిళకు అన్యాయం జరిగినా ఊరుకోనే ప్రసక్తే లేదు**

మహిళలు, చిన్నారుల పట్ల లైంగిక వేధింపులు, అత్యాచారాలు, గృహహింసలు మొదలైన క్రూరమైన చర్యలకు పాల్పడుతున్న వ్యక్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో వన్ స్టాప్ సెంటర్ పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. ఏ మహిళకు కూడా అన్యాయం జరగకుండా, న్యాయం కోసం మనల్ని సంప్రదిస్తున్న మహిళలకు రక్షణగా, భరోసాగా నిలవాలన్నారు. వన్‌స్టాప్ సెంటర్‌లో కౌన్సిలింగ్ ఇచ్చినా తీరు మారకపోతే చట్టప్రకారం ముందుకెళ్లాలన్నారు. మహిళల పట్ల ఎవరు తప్పుచేసినా శిక్షలు అనుభవించాల్సిందేనని చెప్పారు. లీగల్ కౌన్సిలర్లు, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్, బాలల సంరక్షణ అధికారి సురేష్, నోడల్ అధికారి అనూరాధ, లీగల్ కౌన్సిలర్ ప్రియాంక, వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ షేక్.షెహనాజ్, కౌన్సిలర్ ప్రశాంతి, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ దుర్గా, శిశుగృహ మేనేజర్ లక్ష్మీ, ఐసిడిఎస్ సిడిపివోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాకే అవమానం



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 7 :** దేశం మొత్తం జాతీయ గీతాళాపన చేస్తూ దేశం గర్విస్తుంది.జాతీయ గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ప్రతీ పాఠశాల నందు జనగణమన గీతం ఆలపిస్తూ పిల్లలకు దాని గురించి చెప్పే ప్రయత్నం ఉపాధ్యాయులు చేస్తున్నారు. కుక్కునూరు మండలంలోని సీతారామనగరం ప్రైమరీ పాఠశాల నందు జాతీయ జెండాను అవమాన పరిచే విధంగా పిల్లలచే తల కిందులుగా పట్టించి జాతీయ గితాలాపన చేయటం పట్ల పిల్లలకు ఏమి బోధించగలరు అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## విద్యుత్ సరఫరా నిలిపివేత నోటీసు



**దుత్తలూరు నవంబర్ 7(ప్రజా జ్యోతి ప్రతినిధి)డి. ప్రసాద్** 22 కేవీ వరికుంటపాడు ఫీడర్‌పై నిర్వహణా పనులు చేపట్టనున్న కారణంగా నవంబర్ 8వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నిర్వహణా పనులు నర్రవాడ సబ్‌స్టేషన్ పరిధిలో జరగనున్నాయి. ఈ కాలంలో సంబంధిత ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ అంతరాయం కారణంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు. ఇందువల్ల కలిగే అసౌకర్యానికి చింతిస్తూ వినియోగదారుల సహకారం కోరుతున్నట్లు సహాయ ఇంజనీర్, ఆపరేషన్స్ విభాగం ఒక ప్రకటనలో తెలిపారు.

## లో వొల్టేజ్ సమస్యను పరిష్కరించిన మంత్రి నిమ్మల.



**పోడూరు, నవంబర్ 7,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం అప్పన్న చెరువు గ్రామంలో కరెంటు లో వోల్టేజ్ సమస్యను గ్రామ ప్రజలు రాష్ట్ర జలవనురుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకురాగా గురువారం నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు. గురువారం ప్రారంభోత్సవం గ్రామ నాయకులు ద్వారా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు మండలంలో ఘనంగా జరిగిన కోటి సంతకాల సేకరణ




**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమలాపురం నియోజకవర్గం చెన్నూరు మండలం బలిసింగయ్య పల్లెలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి గారు రాష్ట్ర ఎస్. ఇ. సి సభ్యులు సాయినాథ్ శర్మ మసీమ బాబు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు వ్యతిరేకంగా వైయస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన కోటి సంతకాల సేకరణ లో సంతకాలు సేకరించిన జిల్లా అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భాస్కర్ రెడ్డి, సురేష్ యాదవ్, మహిళా నాయకురాలు దాదిరెడ్డి భాగ్యమ్మ, శ్రీకాంత్ అన్వర్ భాష మరియు స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు. అనంతరం జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం కావస్తున్న ఒక్క పథకం అమలులో లేదు. అనేక హామీలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన మెడికల్ కాలేజీలను కమిషన్ల కోసం ప్రైవేటుపరం చేయాలనుకోవడం ఎంతవరకు సబబు. ప్రైవేటు పరం చేయడం వల్ల రాష్ట్ర ప్రజలకు వైద్య విద్య వైద్యం దూరమవుతుంది. ప్రైవేట్ పరం చేస్తే కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మెడికల్ సీట్లు తెచ్చుకునే పరిస్థితి లేదు. వైద్యం కూడా సామాన్య ప్రజలకు దూరమవుతుంది. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రజలకు వైద్య విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని తలచిన వైయస్ జగన్. కమీషన్ల కోసమే చంద్రబాబుకు అతి తక్కువ ధరలకు ప్రైవేటు పరం చేసి కోట్లు దండుకుంటున్నారు. చంద్రబాబు చేసే దౌర్భాగ్యపు పనులను రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకుంటే రాష్ట్రాన్ని అమ్మేస్తాడు. రాష్ట్ర ప్రజలు కోటి సంతకాలతో వ్యతిరేకించాలి. అంతటితో ఆగకపోతే మరిన్ని ఉద్యమాలు చేసైనా వైద్య కళాశాలలను నిలబెట్టుకోవాలి. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి.

## శ్రీ అడివి పేరంటాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల...

**దుత్తలూరు కొత్తపేట గ్రామంలో ఘనంగా అడివి పేరంటాలమ్మ విగ్రహ ప్రతిష్ట..!**



**దుత్తలూరు నవంబర్ 7(ప్రజా జ్యోతి న్యూస్)** దుత్తలూరు మండలంలోని కొత్తపేట గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీ అడివి పేరంటాలమ్మ శిఖర కలశ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో గౌరవ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, ఆచార వ్యవహారాలకు ప్రతిబింబాలు గా నిలుస్తాయని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామీణ ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తజనులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుత్తలూరులో రైతులకు యూరియా, శనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల..

**రైతు సంక్షేమమే మా లక్ష్యం ఎమ్మెల్యే కాకర్ల సురేష్..**

**ఎరువులు ప్రతి రైతుకూ అందేలా చూడాలని ఎమ్మెల్యే కాకర్ల ఆదేశాలు..**






**దుత్తలూరు నవంబర్ 7(ప్రజా జ్యోతి ప్రతినిధి, డి ప్రసాద్.)** దుత్తలూరు మండల కేంద్రంలో రైతు సంక్షేమం లక్ష్యంగా రైతు భరోసా కేంద్రం వద్ద ఒక విశిష్ట కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గౌరవనీయులైన ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ గారు రైతులకు యూరియా ఎరువులు మరియు శనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సమయానుకూలంగా అందించడమే కాకుండా, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడమే లక్ష్యమని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ ౹ "ప్రతి రైతుకు సమయానికి ఎరువులు, విత్తనాలు పొందేలా చర్యలు తీసుకునేలా ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేసేలా, రైతులకు అశాంతి చెందకుండా, వ్యవసాయ సీజన్ సజావుగా సాగేందుకు ప్రభుత్వం ప్రతి స్థాయిలో సహకరిస్తుందని అన్నారు.అలాగే ఆయన రైతుల సమస్యలను సమయానికి పరిష్కరించి, వారికి అవసరమైన సాంకేతిక సహాయం, మార్గదర్శకత అందించాలని సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను, ఆర్‌బీకే సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు కాకర్ల మధుసూదన్, ఐటీడీపీ అధ్యక్షుడు సింగవరపు సుబ్బారెడ్డి, కంభం వెంకటేశ్వర రెడ్డి, కంభం సుబ్బారెడ్డి, వ్యవసాయ అధికారి సిహెచ్. మదన్ మోహన్, దుత్తలూరు ఆదర్శ రైతు చుండి అంజిరెడ్డి, సొసైటీ సీఈవో లోకనాథ్ రెడ్డి, అలాగే ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రగుంట్లలో ఘనంగా వందేమాతరం 150 ఏళ్లు సంబరాలు



**శిరివెళ్ల నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** స్వరాజ్యం, స్వదేశీ, సమైక్యత నినాదంతో సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గురువారం స్థానిక జడ్పీహెచ్ స్కూల్ విద్యార్థి, విద్యార్థులు వందేమాతరం 150 ఏళ్ల సంబరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామంలో పురవీధుల గుండా ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా సర్పంచ్ అయ్యలూరి సుభాన్, ఎంపీటీసీ కమతం జయరామీరెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు కమతం లక్ష్మిరెడ్డి, టిడిపి యూత్ లీడర్ నాగ సురేష్, పాల్గొని బహిరంగ ప్రదేశాల్లో వందేమాతరం గేయాలపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వందేమాతరం గేయాన్ని నవంబర్ 7,1875 బకించంద్ చటర్జీ రచించారని ఈ గేయం చటర్జీ ఆనంద మట్ నవల లో భాగంగా బంగ్లాదర్శన్ పత్రికలో ప్రచురిత మైందని వందేమాతరం 150 అద్భుతమైన సంవత్సరాలు తరతరాల గేయం ఇది అని దేశంలో దేశభక్తి నీ రగిలించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పోరాటం అధికారుల హామీ.



**రుద్రవరం నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు. రుద్రవరం. మండల పరిధిలోని చిన్న కంబలూరు మెట్ట నుంచి ఉన్న ప్రధాన రహదారి గుంతలమయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సంగతి విధితమే. ఇందులో భాగంగానే సిపిఐ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన రహదారి ఏర్పాటు చేసేందుకు సంతకాల సేకరణను చేపట్టింది. సిపిఐ పోరాట ఫలితంగా స్పందించిన సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు వచ్చే ఏడాది జనవరి మాసం చివరిలోగా నూతన రహదారి ని ఏర్పాటు చేస్తామని న్యాయస్థానం ఎదుట హామీ ఇవ్వడం జరిగిందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ , రైతు సంఘం మండల నాయకుడు బాల నరసింహులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ చిన్న కంబలూరు మెట్ట నుండి సిరివల్లకు, సిరివెళ్ల మెట్ట నుండి గోస్పాడు వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతల మయం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడే వారన్నారు.ఆయా గ్రామస్తుల సౌకర్యార్థం, ప్రయాణికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సంతకాలను సేకరించి పీజీఆర్ఎస్ లో జిల్లా కలెక్టర్ కు అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు అధికారులు స్పందించక పోవడంతో లీగల్ సర్వీసెస్ అథారిటీ లో ఆళ్లగడ్డ కోర్టు నందు 19. 9 . 2025వ తేదీన ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై శుక్రవారం వాయిదా ఉండడంతో న్యాయస్థానం ఎదుట హాజరైన ఆర్ అండ్ బి ఏ ఈ, స్థానిక తాసిల్దార్ గత నెలలోనే రోడ్డుకు సంబంధించి ఒక కోటి 75 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందని త్వరలో టెండర్లకు పిలిచి వచ్చే జనవరి చివరిలోగా రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని జడ్జి ఎదుట చెప్పడం జరిగిందన్నారు. అధికారులు స్పందించి ప్రజల, ప్రయాణికుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని జనవరి చివరి నాటికి నూతన ప్రధాన రహదారిని ఏర్పాటు చేయడం ఎంతో హర్షించ దగ్గ విషయం అన్నారు.

# వందేమాతరం గీతం దేశభక్తిని, ఐక్యతను, జాతీయత ప్రతిబింబిస్తుంది.

**రుద్రవరం నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** వందేమాతరం" జాతీయ గీతం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ముఖ్యమైన పాట.ఈ గీతం నేటికి 150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఇన్చార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం అధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన ప్రత్యేక కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఈ గీతం యొక్క ముఖ్య ఉద్దేశంలో సిబ్బందికి వివరించారు .వందేమాతరం గీతం ను స్వర్గీయ బతిన్ చటర్జీ 1852లో రచించిన వందేమాతర గీతాన్ని 1875లో భారత దేశ జాతీయ గీతంగా గుర్తించబడిందని, దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని, త్యాగాన్ని గుర్తు చేస్తుందన్నారు. గతంలో ప్రజలలో చైతన్యానికి పాటల రూపంలో ఆటల రూపంలో ప్రజలలో చైతన్యాన్ని నింపడానికి ఎంతో ఉపయోగపడేదని, ఈ వందేమాతర గీతం భారతదేశంలో నివసించే అన్ని కులాలు మతాలు భాషలు



ప్రాంతాలలో నివసించే ప్రజలలో స్వాతంత్ర్య సంపాదించడానికి ప్రజలను ఏకతాటిపై తేవడానికి ఈ వందేమాతర గీతం ఎంతో స్ఫూర్తిప్రదాయంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ షడ్రక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, రుద్రవరంమేజర్ పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి రామకృష్ణ, సచివాలయం 2 కార్యదర్శి సునీల్ కుమార్ రెడ్డి మండల పరిషత్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లపల్లి లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**విడవలూరు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి )** మండలంలోని పార్లపల్లి లో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తున్న తీరును వ్యతిరేకిస్తూవై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కోవూరు నియోజకవర్గం, విడవలూరు మండలం, పార్లపల్లి గ్రామంలోని ఎస్టీ కాలనీలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్ సీపీ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ రచ్చబండ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజలతో సంతకాలు సేకరించినమాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను తేవటం ఎంతో సంతోషమని అలాగే తెచ్చిన సంతోషాన్ని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం సమంజసం కాదని అలా చేస్తే పేదలకు సీటు కూడా రాదని అన్నారు అంతా ప్రైవేటీకరణ చేస్తే తండ్రీ కొడుకు పంచుకోవచ్చని అలాగే మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ కోవూరులో 12వ తేదీ ర్యాలీ జరుగుతుందని అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరి చలపతిరావు , కొండూరు అనిల్ బాబు , గొల్లపల్లి విజయకుమార్ , మవులూరు శ్రీనివాసులురెడ్డి , తిక్కవరపు జనార్దన్ రెడ్డి , మండల కన్వీనర్ కాటంరెడ్డి నవీన్ రెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మరియు మండల పార్టీ కన్వీనర్లు, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయి పదవుల్లో ఉన్న నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు భాధ్యతతో వ్యవహరించాలి







- సర్వసభ్య సమావేశంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- సమగ్ర సమాచారంతో సమావేశానికి హాజరు కావడం అధికారుల బాధ్యత
- గత ఏడాది కన్నా ఎక్కువ యూరియా పంపిణీ చేశాం
- రైతుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు
- ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం వహించరాదు
- ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం రసాభాసగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సమస్యలపై చర్చిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు భాధ్యత తో పనిచేయాలని , నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. సి.ఎస్.డి.టి మధుబాబు సమావేశానికి హాజరు కాకపోవడం పై మండిపడ్డారు. ఈ విషయం తెలిసి కొంత సమయానికి వచ్చిన ఆయనకు ఆ శాఖకు సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సరైనా సమాధానం చెప్పకపోవడం పై మండిపడ్డారు. అధికారులు సమగ్ర సమాచారం తో సమావేశానికి హాజరు కావడం ఒక భాధ్యత అని తెలిపారు. అలాగే మండలంలో గత ఏడాది కన్నా ఎక్కువ యూరియా పంపిణీ చేయడం జరిగిందని , కానీ భూమి లేని కొందరు క్యూ లైన్లో నిల్చుని యూరియాను తీసుకుని వాటిని బ్లాక్ లో అమ్ముకోవడం తో నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని తెలిపారు. మన నియోజకవర్గానికి వచ్చిన యూరియా సైతం కొందరు బ్లాక్ లో ఇతర నియోజకవర్గాలకు తరలించడం కూడా తన దృష్టికి వచ్చిందన్నారు. గ్రామాల్లో జలజీవన్ మిషన్ లో భాగంగా పైపులు వేసేందుకు సిమెంట్ రోడ్లను పలువురు సభ్యులు ప్రశ్నించారు. ధర్మపురంలో తామే సిమెంట్ తో గోతులు పూడ్చామని ఎంపీటీసీ అన్నెపు కుమారి తెలిపారు. త్రవ్విన రోడ్లను మరలా సిమెంట్ తో పూడ్చివేయాలని ఆదేశించారు. పొందూరు అఫీషియల్ కాలనీలో రహదారులపై నీరు నిలిచిపోవడంతో ఎంపీటీసీ 4 బాడాన హారిక పేర్కొనగా , పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు కాలనీలో కాలువలు లేకపోవడంతో ఈ సమస్య తలెత్తుతుందని అన్నారు. అంతే కాకుండా కొందరు ముందుకు వచ్చి రహదారులపై నిర్మాణాలు చేపట్టారని , పార్టీ నాయకులు ఈ విషయంలో జోక్యం చేసుకోకుండా అక్కడకు రాకుండా ఉంటే వాటిని తొలగిస్తామని ఎమ్మెల్యే తో తెలిపారు. నియోజవర్గంలో రహదారులపై ఆక్రమణలు తొలగించేటప్పుడు పార్టీ నాయకులు కలుగజేసుకోకూడదని ఆదేశించారు. పొందూరు లో ప్రతీ మూడు నెలలకు ఒకసారి దుకాణాల లైసెన్స్ లు డబ్బులు పెంచాల్సి ఉండగా , 2014 నుండి ఇప్పటివరకు పెంచకపోవడంతో పంచాయతీకి రావల్సిన ఆదాయం పోతుందని ఎంపీటీసీ హారిక అన్నారు. దీనిపై ఆయన మాట్లాడుతూ పాత లైసెన్సు లు నాలుగు రెట్లు పెంచాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గత ప్రభుత్వంలో క్రింది స్థాయి ఉద్యోగులు దుకాణాల లైసెన్స్ ల విషయంలో దళారీలుగా వ్యవహరించి చిల్లర్ల దోపిడీకి పాల్పడ్డారని మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మీ పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని సరైన విధంగా నమోదు చేయాలని , రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవాలని దీనిపై గ్రామాలలో ప్రజా ప్రతినిధులు , అధికారులు సమర్థవంతంగా ప్రచారం చేయాలని తెలిపారు. అనంతరం పలు తీర్మానాలు చేయగా వాటికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు , డిప్యూటీ ఎంపిడిఓ పొందూరు సింహాచలం,విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ , డిప్యూటీ తహాశీల్దార్ టి రాధాకృష్ణ , ఏ.ఓ మధుసూదన రావు , జూనియర్ అసిస్టెంట్ పి సునీల్ రాజు కుమార్ ,సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు ,వై రాజేష్, తాడివలస ,కింతలి పి.హెచ్.సి డాక్టర్లు నవీన్ కుమార్ , శివ శంకర్ , ఎం.ఈ. ఓ పట్నానరాజారావు , ఆర్. ఏం.బి జె.ఈ పేటి రాజు , ఏ.పి. ఓ పైలా శ్రీనివాస రావు , వ్యవసాయ శాఖ ఏ. శ్రీనివాస రావు , ఏపియం గురుగుబెల్లి శ్యామల రావు , పి.ఐ.యు డి.ఈ చంద్రశేఖర్ , ఏ.ఈ సీపాన సత్యన్నారాయణ ,పి.ఆర్ ఏ .ఈ బెహరా దయా సాగర్ , , జె.ఈ , మాజీ ఎంపీపీ కూన ప్రమీల , వైస్ ఎంపీపీ వండాన శ్రీదేవి , పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ , ఎంపిటిసిలు బాడాన హారిక , అనకాపల్లి వాణి , కుమారి , కళ్యాణి , హనుమంతు రావు ,సర్పంచులు బుడుమూరు పోలిమాయుడు , కిలాన జ్యోతి , ఐ.సి.డి.ఎస్ పి. ఓ రాధ ,మండల వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ప్రమాదం టీచర్లకు తీవ్ర గాయాలు..



**కొడవలూరు నవంబర్7( ప్రజా జ్యోతి )** మండలం లోనిటపాతోపు జాతియ్యరాహదారి మలుపువద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న టాటా వ్యాన్ ని మంగళగిరి నుండి తిరుపతి వెళుతున్న కారు వేగంగా ఢీకొన్న రోడ్డు ప్రమాదం జరిగింది .ఈ ప్రమాదంలో నలుగురు టీచర్లకు తీవ్రగాయాలైనాయి .గాయపడినవారిని స్థానికులు వైద్యశాలకు తరలించారు . ఒక మహిళా టీచర్ పరిస్థితి విషమంగా ఉందని స్థానికులు తెలిపారు. రోజు లాగే ఉదయాన్నే టాటా ఐస్ వ్యానులో ఏడూ మంది టీచర్లు విడవలూరు మండలంలో ని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లు పొన్నపూడి పెద్దపాలెం వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది .

## విద్యార్థులతో కలసి వందే మాతర గీతం ఆలాపించిన బిజెపి నాయకులు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. నవంబర్ 7.** వందే మాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్థానిక అల్లు వెంకట సత్యనారాయణ మున్సిపల్ స్కూల్ నందు శుక్రవారం విద్యార్థులతో కలసి స్థానిక బిజెపి నాయకులు వందేమాతరం ఆలపించారు.పట్టణ బీజేపీ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఉన్నమట్ల కబర్ది రావూరి సుధ జక్కంపూడి కుమార్ చెరుకూరి శ్రీనివాస్ మల్లవోలు సురేష్ అల్లూరి పద్మ వర్మ వేరుకొండ దుర్గాప్రసాద్ బొక్కా నరసింహమూర్తి చందని లక్ష్మీనారాయణ బేతిరెడ్డి మల్లికార్జున రెడ్డి అవెన్ జైన్ గూడాల ఈశ్వర్ పులగం శ్యామల గౌరీ ఇస్సాకు నాగలక్ష్మి బెల్లం కొండ నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.


# స్వర్ణ పంచాయితీగా యర్రగుంట్ల.

**శిరివెళ్ల నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** ఆన్ లైన్ ద్వారా హౌస్ టాక్స్ : ఈఓ అశ్విని కుమార్ శిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలకు స్వర్ణ పంచాయితీ సేవలు త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయని ఈఓ అశ్విని కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో జూనియర్ అసిస్టెంట్ పట్నం చెన్నయ్య అధ్యక్షతన గ్రామపంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది తో స్వర్ణ పంచాయితీపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈఓ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరో సేవ అందుబాటులోకి తెచ్చిందన్నారు.ఆన్లైన్ లోనే ఇంటి పన్ను ఇతర టాక్సు లైసెన్సులు అనుమతులు చెల్లించే అవకాశం కల్పించిందని అన్నారు. ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరగకుండా, గ్రామ వార్డు సచివాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ఆన్లైన్లోనే ఇంటి పన్ను చెల్లించే డిజిటల్ సేవలను తీసుకురావాలని ఆదేశించడంతో యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఆయా బిల్డింగ్ యజమానుల వివరాలను బిల్డింగ్ కొలతలు అప్రూవల్ పలు రకాల గ్రామపంచాయతీ పన్నుల వివరాలను డిజిటలైజేషన్ 90% పూర్తి చేసామన్నారు. గతంలో నగరాలు, పట్టణాల్లో మాత్రమే ఆన్లైన్ ద్వారా ఇంటి పన్ను చెల్లించేవారని ఇకపై పంచాయతీలలో కూడా ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ స్వర్ణ పంచాయతీ విధానంలో ఆన్లైన్లోనే చెల్లించే అవకాశాన్ని కల్పించిందని. యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది మరియు సచివాలయం సిబ్బంది స్వర్ణ పంచాయితీకై శ్రమిస్తూ అతి తక్కువ సమయంలోనే డిజిటల్ సేవలను అందు బాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ ద్వార ప్రజలు ఆన్లైన్లోనే ఇంటి పన్ను కొళాయి పన్ను లైసెన్సులు గ్రామపంచాయతీ ప్రాపర్టీ వేలం పాటలు తదితర సేవలు ఆన్లైన్ ద్వారా చెల్లించవచ్చు అన్నారు. స్వర్ణ పంచాయితీ పట్ల గ్రామ ప్రజలలో అవగాహన చైతన్యం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఇఓ అశ్విని కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పట్నం చెన్నయ్య సచివాలయ కార్యదర్శి శివకుమార్ రెడ్డి సిపి హసానుద్దీన్. తదితరులు పాల్గొన్నారు.






## పామిడి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 9న ఉచిత కంటి మెగా వైద్య శిబిరం...



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి పట్టణంలోని బావసారక్షత్రియ కళ్యాణ మండపం లో 6వ తేదీ ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్య మెగాశిబిరం నిర్వహిస్తున్నట్లు లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయుష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, లైన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు రఘువీరరావు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఆరోజు శిబిరంలో ప్రఖ్యాతిగాంచిన బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆసుపత్రి వైద్య నిపుణులచే ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కంటి పరీక్షలు నిర్వహింపబడునని వారు పేర్కొన్నారు. పామిడి మండలమే కాక చుట్టుప్రక్కల మండలాలకు చెందిన కంటి జబ్బు గలవారు పాల్గొని ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కంటి పరీక్ష నిర్వహణలో ఆపరేషన్ అవసరమైన వారందరిని శంకర కంటి ఆసుపత్రి చెందిన బస్సులు బెంగళూరుకు ఉచితముగా అదే రోజున తీసుకొనిపోయి ఆపరేషన్ అయిన మరుసటిరోజు తిరిగి పామిడి పట్టణమునకు చేర్చెదరని వారు తెలిపారు. శిబిరంలో పాల్గొను కంటి జబ్బు వారు ఆధార్ కార్డ్ జిరాక్స్ 2కాపీలు, 2 పాస్ ఫోటోలతో పాటు శుభ్రముగా తలంటు స్నానం చేసి ఉతికిన దుస్తులు వేసుకొని మూతికి మాస్కు ధరించుకొని రావలసిందిగా వారు పేర్కొన్నారు. బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారు ఉచిత భోజన సౌకర్యములు కూడా నిర్వహించగలరని తెలిపారు.

# జగపతినగరం శ్రీ అభయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద భారీ కార్తీక వన సమారాధన









**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ కమిటీ చైర్మన్ అడపా ఏడుకొండలు,ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో శుక్రవారం భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరు గాంచిన అభయ దుర్గ అమ్మవారి ఆలయం వద్ద 24 సంవత్సరాలుగా పవిత్ర కార్తీకమాసంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి కరుణాకటాక్షాలతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమాని కి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదాలు స్వీకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాట్లు చేయగా జగపతినగరం ,కిర్లంపూడి,చిల్లంగి గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు.

# చేసిన అభివృద్ధిని చూపడానికి దమ్ము ఎందుకు

ఎక్కడ సమావేశం పెట్టినా చర్చకు నేను సిద్ధం

గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి నేను చూపిస్తా మీరు చేసిన అభివృద్ధి ఏంటో చూపగలరా?

ఉద్వేగాలు సృష్టించే విధంగా ప్రవర్తించడం సరికాదు

మంత్రి రాంప్రసాద్ రెడ్డి విమర్శలకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కౌంటర్

**రాయచోటి నవంబర్ 07 ప్రజా జ్యోతి** వైయస్ జగన్ హయాంలో రాయచోటి ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అందరికీ తెలిసిందే. చారిత్రాత్మకంగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని ఏర్పాటు చేసుకోగలిగాము. అటువంటిది కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే విధానాల అవలంబిస్తూ ఉద్వేగాలు సృష్టించే విధంగా మాట్లాడడం సరికాదు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రాయచోటిలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రాయచోటి అభివృద్ధిపై, వైఎస్ఆర్సిపి నాయకులపై మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన విమర్శలకు ఆయన స్పందించారు. వైయస్ జగన్ హయాంలో రాయచోటి నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూపించుకోవడానికి దమ్ము, ధైర్యం అవసరం లేదన్నారు. అధికారంలో ఉన్న మీరు అన్ని శాఖల అధికారులు కూడా పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేస్తే జరిగిన అభివృద్ధిని నోటి మాటలతో చెప్పేందుకు నేనొక్కడినే చర్చకు వచ్చేందుకు సిద్ధమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని చెప్పుకునేందుకు చూపించేందుకు నేను సిద్ధమని, తెలిపారు. దేవుడు దయతో పెద్ద పదవిని అలంకరించారని ఇటువంటి సమయంలో ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి కానీ ఉద్వేగాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదని మంత్రి రాంప్రసాద్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఈ ప్రాంతం గురించి చులకనగా మాట్లాడిన ఆదోని ఎమ్మెల్యేను అసెంబ్లీలో మీరు ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. దీంతోపాటు ఇంట్లో పడుకున్నా జరిగే పనులు జరుగుతాయన్నడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి అన్నారు. జిల్లా విభజన ఆపేదుకు కృషి చేయాలని హితువు కనిపిస్తున్న అభివృద్ధిపై విమర్శలు కాకుండా ప్రస్తుతం అన్నమయ్య జిల్లా విభజన జరుగుతుందని వస్తున్న వార్తల గురించి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా రాయచోటి జిల్లా కేంద్రంగా చేయడానికి తాను ఎంతో కృషి చేశాను అన్నారు. ఇప్పుడు




జిల్లాను విభజించేందుకు కూటమి ప్రభుత్వం పూనుకుంటుందని ఈ ప్రాంతం నుంచి పదవిలో ఉన్నవారు జిల్లా విభజన జరగకుండా, జిల్లా కేంద్రం రాయచోటి నుంచి తరలించకుండా క్యాబినెట్లో చర్చించాలని మంత్రికి హితువు పలికారు. అన్నమయ్య జిల్లా నుంచి మదనపల్లెను వేరు చేస్తే అన్నమయ్య జిల్లాకు భవిష్యత్తు ఉండదని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.

# అధికారుల తప్పిదాలకు - సామాన్యులను ఇబ్బందులు పెట్టొద్దు

రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట నవంబర్ 07 ప్రజా జ్యోతి** రెవెన్యూ అధికారుల తప్పిదాలకు సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేయొద్దని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా దర్బార్ నందు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ సమస్యల అర్జీలను రూపంలో నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దృష్టికి తీసుకువచ్చారు. సుండుపల్లె ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది అవకతవకలు కారణంగా అనేకమంది పొజిషన్ సర్టిఫికెట్ రద్దు కావడంతో ప్రజా దర్బార్ లో బాధితులు చమర్తి దృష్టికి తీసుకువచ్చి న్యాయం చేయాలని కోరారు. తక్షణమే స్పందిస్తూ చమర్తి మండల తాసిల్దార్ గారితో ఫోన్లో మాట్లాడుతూ పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని, అవకతవకలు చేసిన సిబ్బందిపై శాఖా పరమైన



చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నందలూరు మండలం టంగుటూరుకు గ్రామానికి చెందిన అవసాని శాంతమ్మ భూమిని బండి హరిబాబు అనే వ్యక్తి అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా నందలూరు ఎమ్మార్వోతో ఫోన్లో మాట్లాడుతూ సమస్య పరిష్కారం



చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాలరాజు,సిద్దవటం, సుండుపల్లె మండల ప్రధాన కార్యదర్శులు రామచంద్ర, ప్రసాద్ రాజు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం కు 150 సంవత్సరాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలి.

ఎస్సై ఎన్,సి,మల్లికార్జున

**ప్రజా జ్యోతి తుగ్గలి** వందేమాతరం గీతం ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా తెలుసుకొని ఉండాలని ఎస్సై ఎన్,సి, మల్లికార్జున విద్యార్థులకు తెలిపారు. శుక్రవారం తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి జడ్పీహెచ్ స్కూల్ లో వందేమాతరం జాతీయగీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్సై ఎన్, సి ,మల్లికార్జున విద్యార్థిని విద్యార్థులతో వందేమాతరం జాతీయగీతం ఆలపించి పోలీస్ అమరవీరుల వారికోత్సవాలలో భాగంగా నిర్వహించి నటు వంటి వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నటు వంటి విద్యార్థిని, విద్యార్థులకు జొన్నగిరి పోలీస్ స్టేషన్ ఎస్సై ఎన్,సి, మల్లికార్జున మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి బహుమతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నెల్లూరప్ప,మాట్లాడారు. వందేమాతరం జాతీయగీతం ను 1875 నవంబర్ 7న బంకిం చటర్జీ రచించారన్నారు. నేటికీ 150 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. విద్యార్థులు అందరూ కూడా జాతీయతా భావాన్ని పెంపొందించుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా ఎస్సై ఎన్ ,సి ,మల్లికార్జున పాఠశాల అధ్యాపకులతో ఎస్సై ఎన్, సి ,మల్లికార్జున సమావేశం నిర్వహించి మాట్లాడారు. సైబర్ నేరాలు పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా పాఠశాల కు వచ్చే విద్యార్థులందరూ కూడా ఆటోలలో లేదా బస్సులలో వచ్చే టప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పై





తప్పనిసరిగా అధ్యాపకులు సరైన అవగాహన విద్యార్థులకు ఇవ్వాలన్నారు. స్కూల్ ఇంచార్జ్ హెడ్మాస్టర్ నెల్లూరప్ప మరియు స్కూల్ అధ్యాపకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం గీతం కు 150 సంవత్సరాలు

తుగ్గలి ఎస్సై బాల నరసింహులు

**ప్రజా జ్యోతి తుగ్గలి** వందేమాతరం గేయం కు 150 సంవత్సరాలు పూర్తయిందని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎదుట వందేమాతరం గేయం ను పోలీసులు ఆలకించారు. అనంతరం గేయం యొక్క ముఖ్య ఉద్దేశమును ఎస్సై బాల నరసింహులు వివరించారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం అని తెలిపారు. అహింసాయుత భారత స్వాతంత్ర్య ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగ పడిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయగేయంగా భారత ప్రభుత్వం స్వీకరించిందన్నారు. ఈ గేయం 1875 నవంబరు 7న రాయబడిందని వివరించారు. బెంగాలీ నవల ఆనందమఠ్ లో భాగంగా 1882లో మొదటిసారి ప్రచురించడం జరిగిందన్నారు. వందేమాతరం మొదటి చరణ భావం : భారతమాతకు వందనం, తియ్యని నీటితో, కమ్మని పండ్లతో, చల్లని గాలులతో, పచ్చని పైరుతో విలసిల్లే భారతమాతకు వందనం, రాత్రులు తెల్లని వెన్నెలలతో పులకిస్తూ విరబూసిన చెట్లతో శోభిస్తూ స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో మాకు సుఖాలు



కలిగిస్తూ వరాలిచ్చే భారత మాతకు వందనం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## భూమా శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన భూమా జగత్



**ఆళ్లగడ్డ నవంబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని భూమా శోభ నాగిరెడ్డి మెమోరియల్ కాలేజీ నందు ఫేర్వెల్ పార్టీ ఫంక్షన్కు ఆళ్లగడ్డ టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యత్ రెడ్డి హాజరై ముందుగా తన తల్లి మాజీ శాసన సభ్యురాలు కీర్తిశేషులు భూమా శోభ నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం కళాశాల నందు ఫేర్వెల్ పార్టీ ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పాటించాల్సిన నియమాలు మరియు సూచనలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.

## ప్రభుత్వ సంక్షేమ ప్రజల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు




**రాజంపేట నవంబర్ 07 ప్రజా జ్యోతి** ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలని,వైకాపా పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు తెలియజేశారు. శుక్రవారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నాయకులకు,కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పంచాయతీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా చేసుకొని ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టాలని,వర్గ విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వివిధ రకాల సమస్యలను ప్రస్తావించగా రాబోయే రోజుల్లో అన్ని సమస్యలను పరిష్కరించుకుందామని, తెలియజేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్,అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మండల క్లస్టర్ ఇంచార్జ్ లు, గ్రామ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బళ్ళారి కనకదుర్గమ్మను దర్శించుకున్న వైసీపీ ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం కుడేరు మండలం మరుట్ల మూడవ కాలనీ గ్రామానికి చెందిన కట్ల చెక్కే పెద్దన్న సన్స్ కట్లచెక్కే వెంకటేష్, కట్లచెక్కే ఎర్రి స్వామి, కట్ల చెక్కే ఆదిశేషుల నూతన గృహప్రవేశం కర్ణాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా కేంద్రంలో నూతన గృహప్రవేశాలు కు హాజరై శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొనడం జరిగింది అలాగే ప్రసిద్ధ గాంచిన బళ్లారి దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుడేరు మండలం మరుట్ల గ్రామపంచాయతీ ప్రజలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాళాపురం మురళి కొత్త సెలూన్ షాప్ ప్రారంభం


ముఖ్య అతిథిగా జనసేన నాయకుడు కత్రిమల సుబ్బు





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ షాప్ ను జనసేన పార్టీ పామిడి మండల నాయకులు కత్రిమల సుబ్బు శుక్రవారం ప్రారంభించారు. కాళాపురం గ్రామానికి చెందిన కాళాపురం మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సెలూన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కత్రిమల సుబ్బు సెలూన్ షాప్ రిబ్బన్ కట్ చేసి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మురళి, కత్రిమల సుబ్బు ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. స్థానిక గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొత్త షాప్ ప్రారంభాన్ని సంతోషంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్షావలి, వడ్డే రాము,ఆటో సిద్ద, అశోక్, నల్లప్ప, రామాంజనేయులు, షఫీ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆర్థిక అండ





:ఎమ్మెల్యే వసంత

**జి.కొండూరు:(అక్టోబర్ 07 ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన ఆర్థిక సాయాన్ని శుక్రవారం చెక్కులు, ఎల్.ఓ.సీల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని 32 మందికి రూ.29,90 లక్షల రీ ఎంబర్స్ మెంట్ చెక్కులు, 23 మందికి రూ.41.10 లక్షలు ఎల్.ఓ.సిల రూపంలో ఆర్థికసాయం తాజాగా మంజూరైంది.మైలవరం, గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయాల్లో, (ఎల్.ఓ.సి)లను, చెక్కులను సీఎం చంద్రబాబు నాయుడు సందేశ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నుంచి సత్వరం ఆర్థికసాయం అందుతుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం లో వాహనాలు వేలం

: ఇన్ఫోసిమెంట్ డిపార్ట్మెంట్. అక్రమం మద్యం ను ధ్వంసం ఎమ్మిగనూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కర్నూలు శ్రీదేవి గారి ఆదేశాల మేరకు, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆఫీసర్, కర్నూలు,సుధీర్ బాబు సూచనలతో, రామకృష్ణారెడ్డి ఏఈఎస్ కర్నూలు వారి ఆధ్వర్యంలో, వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల బహిరంగ వేలం నిర్వహించడం జరిగినది. ఇందులో మొత్తంగా తొమ్మిది వాహనాలు( ఆరు ద్విచక్ర వాహనాలు రెండు ఆటోలు, కారు) లకు వేలం నిర్వహించగా, కారు మినహాయించి మిగిలిన 8 వాహనాలు ఆసక్తిదారులు పాడుకోవడం జరిగినది. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు నిశ్చయించినటువంటి అప్సెట్ ప్రైస్ మొత్తము .92,000/- లకు గాను, ప్రభుత్వానికి వేలంపాటలో 1,88,500/- రూపాయలు ఆదాయంగా వచ్చినది మరియు జీఎస్టీ రూపేనా 33,900/- రూపాయలు చలానా రూపంలో చెల్లించడం జరిగినది. మొత్తంగా ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి అప్సెట్ ప్రైస్ మీద 104.89 అధికంగా ఆదాయం వచ్చినది. ఇదే రోజున మధ్యాహ్నం ఎమ్మిగనూరు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ఇన్ఫోసిమెంట్ డిపార్ట్మెంట్ శ్రీ రమేష్ రెడ్డి, అక్రమ మద్యము, నాటు సారా లను గారి సమక్షంలో ధ్వంసం చేయడం జరిగినది. వివరాల్లోకి వెళితే, 45 కేసుల్లో పట్టుబడిన 381.51 లీటర్ల అక్రమ మద్యం, 9.1 లీటర్ల అక్రమ బీరు



రెండు లీటర్ల నాటు సారా కలదు.మొత్తం ప్రాపర్టీ విలువ సుమారుగా 81,416/- రూపాయలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి వైభవంగా గౌరమ్మ పూజ కార్యక్రమం...........

పాల్గొన్న మేడా పృథ్వీనాథ్ సతీమణి స్రవంతి కుటుంబ సభ్యులు...........

**చాగలమర్రి , నవంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )**నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా 5 రోజుల గౌరమ్మ పూజలు సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు .ఆలయ పూజారి ఆధ్వర్యములో పుల్లేటికుర్తి రాధాకృష్ణ అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు .ఉభయదారులు మేడా ప్రభాకర్ కుమారుడు మేడా పృథ్వీనాథ్ సతీమణి స్రవంతి గార్ల కుటుంబసభ్యులు అమ్మవారి రథాన్ని




లాగారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధార లక్ష్మణబాబు , కమిటీ



సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి పై అసత్య ప్రచారం అవాస్తవం



**కర్నూలు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ )జిల్లా ప్రతినిధి** మద్దికెర కస్తూరి బా పాఠశాల ప్రిన్సిపాల్ గా జ్యోతి ని యథాతథంగా కానసాగించాలని విద్యార్థుల తల్లి దండ్రులు కోరారు. మద్దికెర కస్తూరి బా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి పై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని అవి అవాస్తవమని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. జ్యోతి ని ప్రిన్సిపాల్ గా కొనసాగించాలని వారు జిల్లా ఉన్నతాధికారులకు వినతిపత్రం ఇచ్చేందుకు కర్నూలు కు వచ్చారు. ప్రిన్సిపాల్ గా జ్యోతి టీచర్ వచ్చినప్పటి నుంచి మంచి ఫలితాలు వస్తున్నాయని విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకుని జ్యోతి టీచర్ ను కొనసాగించాలని వారు కలెక్టర్ కార్యాలయం ముందు మీడియా కు తెలిపారు.

## జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నవంబర్ 7 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఆసుపత్రి నందు జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ శివరామ్,డాక్టర్ రూపానంద, డాక్టర్ గోపాల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




## పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారి జన్మదిన వేడుకలు కర్నూలు స్వగృహంలో వైభవంగా నిర్వహించారు



**కర్నూలు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ) జిల్లా ప్రతినిధి** పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మలి గారి జన్మదిన వేడుకలు కర్నూలు స్వగృహంలో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీదేవి గారు, ప్రజల ఆశీస్సులతోనే రాజకీయ జీవితంలో ముందుకు సాగుతున్నానని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే తనకు ప్రథమ ప్రాధాన్యం అని, వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రజల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. అనంతరం స్వగృహంలో నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేశారు..

## ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు.



**కర్నూలు నవంబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ ) జిల్లా ప్రతినిధి** కవీంద్రుడు బంకించంద్ర చటర్జీ రాసిన సాంస్కృతిక కవిత 1875లో వందేమాతరం( (వందనం తల్లి,) భరతమాత) రాసి 150 ఏళ్లు అయిందని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. ఈరోజు కర్నూల్ నగరంలో నీ 48 వ వార్డు రోజా వీధిలో ఏపీ విశ్రాంత ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మురారి శంకరప్ప ఆధ్వర్యంలో స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన పాత్ర పోషించిన వందేమాతరం గీతం వచ్చి 150 ఏళు ్ళ అయినా సందర్భంగా జాతీయ జెండాలు పట్టుకొని మిఠాయిలు పంచుతూ వందేమాతరం సంస్కృత గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ ప్రజలలో ఆత్మవిశ్వాసం, ప్రేరణ నింపడం వందేమాతరం సాంస్కృత గీతం ఎంతో ముఖ్య పాత్ర ఉందని, నాటి, నేటి, రేపటి తరానికి ఆత్మవిశ్వాసం ప్రేరణ నింపడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వందేమాతరం పట్ల భవిష్యత్తు భరోసా కల్పించేలా పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరి హృదయాన్ని స్పందింప చేసేలా అద్భుత అనుభూతిని ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఒక సంకల్పం ఒక మంత్రం ఒక స్వప్నం ఒకే లయ స్వరం భావంతో వందేమాతరం గీతాలపన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య సంఘం సభ్యులు శేషమ్మ నారాయణమ్మ కర్రమ్మ చిట్టెమ్మ నాగమద్దమ్మా ముంతాజ్ షబానా విశ్వాదిరాం తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ సాయి పోగు రంగమ్మ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ



**గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.వార్డు లోని ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని పలకరిస్తూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ఎందుకు చేపడుతున్నామో వివరిస్తూ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలే రాష్ట్రంలోని పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద దిక్కు అని వార్డు ఇన్చార్జ్ సాయి పోగు వీరేష్ బాబు వివరిస్తూ వార్డులో ప్రజల చేత సంతకాల సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి పోగు వీరేష్ బాబు ఎస్సీసెల్ అధ్యక్షుడు నియోజకవర్గ గుంతకల్లు, మరియు పెన్షనర్ సెల్ నియోజకవర్గం కె. జయరాం,ఇంటలెక్చువల్ సెల్ టౌన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు హను మంత్ రెడ్డి,కే నారాయణ స్వామి,వార్డ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి. రమేష్, వెంకటేష్,మోహన్, గాది లింగ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు కౌన్సిలింగ్‌నిర్వహించిన తుగ్గలి ఎస్సై బాల నరసింహులు



**ప్రజా జ్యోతి తుగ్గలి** కర్నూలు జిల్లా గారి ఆదేశాల మేరకు "వాహనాల తనిఖీ స్పెషల్ డ్రైవ్" నిర్వహించడమైనది. ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలను కలిసి విద్యార్థులు ప్రయాణించే ఆటోలు, స్కూల్ వ్యాన్ లకు అన్ని సౌకర్యాలు, అన్ని పత్రాలను కలిగి ఉండాలని, పరిమితికి మించకుండా విద్యార్థులను ఎక్కించాలని తెలియజేయడమైనది. ఈరోజు స్కూల్, కాలేజీ విద్యార్థుల వాహనాలు నడిపే డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడమైనది, విద్యార్థులకు అధిక లోడుతో వెళ్లే వాహనాలకు జరిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు, మరియు సైబర్ నేరాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడమైనది. నిబంధనలు అతిక్రమించిన ఆరు వాహనాలకు రూ.11, 710/జరిమానా ఇదించారు, మరియు మద్యం తాగి వాహనం నడుపుతున్నటువంటి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేయడమైనది అని తుగ్గలి ఎస్సై బాలనరసింహులు, తెలిపారు.

## కడప నగర పాలక సంస్థ కమీషనర్ రిమ్స్ పర్యటన



**కడప ప్రజాజ్యోతి నవంబర్ 7 న్యూస్** కడప నగర పాలక సంస్థ కమీషనర్ శ్రీ ఎన్. మనోజ్ రెడ్డి గారు ఈరోజు (07-11-2025) రిమ్స్ ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో తలెత్తిన నీటి సరఫరా సమస్య నేపథ్యంలో కమీషనర్ గారు ప్రత్యక్షంగా స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్‌లో ప్రస్తుతం ఎంత నీరు వినియోగంలో ఉంది, కార్పొరేషన్ నుంచి ఎంత పరిమాణంలో నీటి సరఫరా అందుతున్నది, అలాగే దంత వైద్యశాలకు వేరుగా అందిస్తున్న త్రాగునీటి సరఫరా వివరాలను అధికారులు నుండి అడిగి తెలుసుకున్నారు.నీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అలాగే నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ పర్యటనలో కార్పొరేషన్ లతో పాటు రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక యోధులకు నూతన కార్యాలయం మంత్రి భూమిపూజ



**బాపట్ల నవంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చీరాల పట్టణంలో విపత్తుల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యమిస్తూ రూ.2 కోట్ల వ్యయంతో అగ్నిమాపక కేంద్రం కార్యాలయం నిర్మాణానికి రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం భూమి పూజ చేశారు. తుఫానులు, వరదల సమయంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది రాత్రింబవళ్ళు ప్రజలను కాపాడిన సేవలు అభినందనీయమని మంత్రి తెలిపారు.వందేమాతరం గేయం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో గీతాన్ని ఆలపిస్తామని మంత్రి వెల్లడించారు.మొంథా తుపాను సమయంలో అగ్నిమాపక శాఖ పనిచేసిన తీరుపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ప్రశంసలు కురిపించారు.అగ్ని మాపక కేంద్రానికి ఆధునిక హంగులతో భవనం నిర్మించడం మంచి నిర్ణయమని బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య అన్నారు.అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైకాపా నియోజకవర్గం నాయకులు గాదిలింగేశ్వర బాబు



**గుంతకల్లు నవంబర్ 7 (ప్రజా జ్యోతి):** గుత్తి మండలం బాట సుంకుళమ్మ దేవాలయం చక్ర కళ్యాణమండపం నందు ఊబి చెర్ల సర్పంచ్ నక్క చితంబరి కుమారుడి వివాహ వేడుకకు మరియు గుంతకల్ పట్టణంలో మహేంద్ర కళ్యాణ మండపం నందు మిలటరీ పెద్దయ్య కుమార్తె వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం యువ నాయకుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు), వైఎస్సార్సీపీ జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బి. సుంకప్ప, వై టి.చెరువు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు జయన్న పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com